


## అన్ని సబ్జెక్టులు చదవాలి..

రాయాలిగత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 22, ఫిబ్రవరి 2026 | 16 పేజీలు


# వి మేక్ రూల్స్... వి బ్రేక్ రూల్స్...

## అంతా మా ఇష్టం..!

నోటీసులు జారీ.. చర్యలు జీరో

నిబంధనలు మాకే.. చట్టాలు మీకే

రెవెన్యూ మతలబు ఏంటి?



కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: పట్టణ అభివృద్ధికి ఆర్థిక పునాది అయిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ విభాగం పనితీరుపై నగర ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఖజానాకు కాసుల వర్షం కురిపించాల్సిన శాఖలో నిర్లక్ష్యం, సమన్వయ లోపం కారణంగా లక్షల్లో ఆదాయం కోల్పోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు సమయానికి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, వాటి సక్రమ అంచనా, వసూళ్ళు, బకాయిల సేకరణలో స్పష్టమైన లోపాలు ఉన్నట్లు సమాచారం..


2లో


## నేటి నుంచి శివ కేశవ జాతర మహోత్సవం

శంభు స్వామి జాతరకు ఆలయం ముస్తాబు

1018 సంవత్సరాల చరిత్ర గల శివకేశవ ఆలయం

శివుడు కేశవుడు ఎదురు ఎదురుగా ఉన్న ఆలయం చాలా అరుదు




చొప్పదండి, ప్రభాతవార్త: చొప్పదండి పట్టణంలోని అత్యంత ప్రశస్తి కలిగిన పురాతన శివకేశవ ఆలయం శంభు స్వామి జాతరకు అన్ని రంగులతో ముస్తాబయింది ఈ మేరకు వివేకానంద యూత్ క్లబ్ వంశంపార్యంపర్య అర్చకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. చొప్పదండి పట్టణంలో వెలసిన ఈ శివకేశవ ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. క్రీస్తుశకం ఒక వెయ్యి తొమ్మిది లో శాసనం ఈరోజు శివ కేశవ ఆలయానికి నిదర్శనం అని చెప్పుకోవచ్చు ప్రస్తుతానికి ఈ ఆలయం ఒక వెయ్యి 18 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నది శివుడు కేశవుడు ఎదురు ఎదురుగా ఉన్న ఆలయాలు చరిత్రలోనే ఎక్కడ కూడా కానరాదు అది చాలా అరుదుగా ఈ ఎదురెదు రుగా ఉన్న ఆలయాలు ఉంటాయి. చొప్పదండి పట్టణంలో వెలసిన ఆలయంలో శివుడు కేశవుడు ఎదురెదురుగా ఉండడం ఇక్కడ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు ఎందరో భక్తులకు కొంగు బంగారంగా వెలుతున్న శివకేశవ ఆలయానికి ఆదివారం జాతర ఏర్పాట్లను పూర్తి చేశారు.

# ఎరువు బరువు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త: రైతు పంట పండించాలన్న కష్టాలే.. పండించిన పంట దిగుబడులను విక్రయించాలన్న ఇక్కట్లే, పంట సాగుకు కావలసిన ఎరువులు కొనుగోలు చేయాలన్న తిప్పలు తప్పలేని పరిస్థితి దాపురించింది. రైతులకు ఎరువులు అందించేందుకు సులభతరం చేసేందుకే ప్రత్యేక యాప్‌ను తీసుకువచ్చామని చెబుతున్న అధికారులు, రైతులకు మాత్రం ప్రయోజనం కలగడం లేదు. కేవలం ఈ యాప్ తో ఫర్టిలైజర్ నిర్వాహకులకు మాత్రమే లాభం చేకూరే విధంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుకు కావలసిన ఎరువును ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రత్యేక యాప్ లో నమోదు చేసుకుంటే, ఆ రైతుకు కేటాయించిన ఫర్టిలైజర్ షాపు నిర్వాహకుడు ఎరువు బస్తాలు ఇవ్వాల్సి ఉంటుంది.

యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు

యాప్ పేరిట బ్లాక్‌ల విక్రయిస్తున్న ఫర్టిలైజర్ నిర్వాహకులు

పర్యవేక్షణ చేయని అధికారులు


2లో





## బుక్ చేస్తే.. బుక్కవుడేనా..?

# సెంటినరీ కాలనీలో దారుణం..

## పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య




రామగిరి ప్రభాతవార్త: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీకాలనీలో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. బేగంపేట గ్రామానికి చెందిన మొలు గూరి కొమురయ్య(60) అనే వ్యక్తి కత్తిపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెం దాడు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం సుల్తానాబాద్ మండలం నారాయణరావుపేట కు చెందిన కొమురయ్య తమ్ముడు సత్తయ్య సెంటినరీకాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న పెళ్లి వేడుకకు హాజరయ్యాడు. ఈ సమయంలో వారి బంధువు పాత విభేదాల కారణంగా అతనిపై కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించాడు.

# వి మేక్ రూల్స్... వి బ్రేక్ రూల్స్...

## నోటీసులు జారీ.. చర్యలు జీరో
## నిబంధనలు మాకే.. చట్టాలు మీకే
## అంతా మా ఇష్టం..!
## రెవెన్యూ మతలబు ఏంటి?

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:** పట్టణ అభివృద్ధికి ఆర్థిక పునాది అయిన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ విభాగం పనితీరుపై నగర ప్రజల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఖజానాకు కాసుల వర్షం కురిపించాల్సిన శాఖలో నిర్లక్ష్యం, సమన్వయ లోపం కారణంగా లక్షల్లో ఆదాయం కోల్పోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజలు సమయానికి పన్నులు చెల్లిస్తున్నప్పటికీ, వాటి సక్రమ అంచనా, వసూళ్లు, బకాయిల సేకరణలో స్పష్టమైన లోపాలు ఉన్నట్లు సమాచారం..

### క్షేత్ర పర్యటనల అమలెక్కడ ..?

రెవెన్యూ శాఖ డిప్యూటీ కమిషనర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి భవనాల అసెస్మెంట్ నిర్వహించినప్పటికీ, పన్నుల సవరణల్లో మార్పులు కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. కొత్తగా విస్తరించిన భవనాలు, వినియోగ మార్పులు జరిగిన ప్రాంగణాలు పాత అంచనాల ప్రకారమే పన్నులు చెల్లిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. పర్యటనలు ఫోటోలకే పరిమితమైపోయాయా? లేక ఫైళ్లలోనే ఆగిపోయాయా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి.

### నోటీసులు జారీ.. చర్యలు లేవు

పన్నులు బకాయిలున్న భవనాలకు నోటీసులు జారీ చేసినప్పటికీ, వారం రోజుల్లో జరగాల్సిన చర్యలు నెలలు గడిచినా అమలు కాని పరిస్థితి నెలకొంది. "ఎక్కడ వేసిన గొంగళి అక్కడే" అన్న చందంగా ఫైళ్లు ముందుకు కదలడంలేదనే ఆరోపణలు లేకపోలేదు..

### సెలెక్టివ్ యాక్షన్ ఆరోపణలు :

రెవెన్యూ శాఖ అధికారులు సెలెక్టివ్ యాక్షన్ కు ఉపక్రమించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరికి సడలింపులు, మరికొందరికి లక్షల్లో జరిమానాలు విధించడం జరుగుతోందన్న విమర్శలు లేకపోలేదు. చట్టం అందరికీ సమానమైతే అమలులో ఈ తేడాలు ఎందుకు? ఒకరికి ఒక రూల్, మరొకరికి మరో రూల్ అమలు అవుతుందా? అన్నటువంటి సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

### పైస్థాయి ఆదేశాల లోపమా?

క్షేత్రస్థాయి నివేదికలు సమర్పించిన తరువాత కూడా పైస్థాయి నుండి స్పష్టమైన ఆదేశాలు రావడం లేదనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఫైళ్లు పైస్థాయిలోనే ఆగిపోతున్నాయా? లేక ఒత్తిడుల ప్రభావమా? అన్న అనుమానాలు ఉన్నాయి.

### పాత అసెస్మెంట్..కొత్త నష్టం

నగరంలో భవనాలు విస్తరించి, వాణిజ్య వినియోగం పెరిగినా పన్నులు పాత అంచనాల ప్రకారమే కొనసాగడం వల్ల కార్పొరేషన్ ఖజానాకు భారీ నష్టం జరుగుతున్నట్లు సమాచారం. సకాలంలో రీఅసెస్మెంట్ జరగకపోవడం, వినియోగ మార్పులు నమోదు కాకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి.

### రెవెన్యూ మతలబు ఏంటి?

రెవెన్యూ శాఖ పన్నులు వసూళ్ల ప్రక్రియలోనే లోపాలు ఉంటే అభివృద్ధి పనులు ఎలా సాగుతాయి అనే ప్రశ్నలు సామాన్య ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. రహదారులు, డ్రైనేజీలు, పారిశుద్ధం, వీధి దీపాల నిర్వహణ వంటి సేవలు రెవెన్యూ మీదే ఆధారపడి ఉంటాయి. ఖజానాకు గండి పడితే అభివృద్ధికి బ్రేక్ పడటం సహజమే మరి..

### రూల్స్ ఎవరికోసం

"వీ మేక్ రూల్స్.. వీ బ్రేక్ రూల్స్" అనే భావన పరిపాలనలో చోటు చేసుకుంటే ప్రజల విశ్వాసం దెబ్బతింటుందనటంలో ఎలాంటి సందేహం అక్కర్లేదేమో. కరీంనగర్ కార్పొరేషన్ రెవెన్యూ శాఖపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుని, పారదర్శక వ్యవస్థను నెలకొల్పితేనే పరిస్థితి మారుతుందనీ ప్రజలు చర్చించుకుంటున్నారు...

# బుక్ చేస్తే.. బుక్కవుడేనా..?

## యూరియా కోసం రైతులకు తప్పని తిప్పలు
## యాప్ పేరిట బ్లాక్‌లో విక్రయిస్తున్న ఫర్టిలైజర్ నిర్వాహకులు
## పర్యవేక్షణ చేయని అధికారులు

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** రైతు పంట పండించాలన్న కష్టాలే.. పండించిన పంట దిగుబడులను విక్రయించాలన్న ఇక్కట్లే, పంట సాగుకు కావలసిన ఎరువులు కొనుగోలు చేయాలన్న తిప్పలు తప్పలేని పరిస్థితి దాపురించింది. రైతులకు ఎరువులు అందించేందుకు సులభతరం చేసేందుకే ప్రత్యేక యాప్‌ను తీసుకువచ్చామని చెబుతున్న అధికారులు, రైతులకు మాత్రం ప్రయోజనం కలగడం లేదు. కేవలం ఈ యాప్ తో ఫర్టిలైజర్ నిర్వాహకులకు మాత్రమే లాభం చేకూరే విధంగా ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. రైతుకు కావలసిన ఎరువును ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రత్యేక యాప్ లో నమోదు చేసుకుంటే, ఆ రైతుకు కేటాయించిన ఫర్టిలైజర్ షాపు నిర్వాహకుడు ఎరువు బస్తాలు ఇవ్వాల్సి ఉంటుంది. కాగా ఒక్కో యూరియా బస్తాకు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ. 266 లకు ఇవ్వాల్సి ఉండగా, అదనంగా రూ.40ల నుండి రూ. 50ల వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మరికొంత మంది నిర్వాహకులు యూరియాతో పాటు ఫెస్టిసైడ్ తీసుకుంటేనే ఇస్తామని కొరీలు పెడుతున్నారు. మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన తంగళ్లపల్లి మల్లేశం అనే రైతు యూరియా యాప్‌లో యూరియా బస్తాల కోసం బుకింగ్ చేసుకోగా నిజామాబాద్‌లోని ఫర్టిలైజర్ షాపును కేటాయించారు. తీరా రైతు ఫర్టిలైజర్ షాప్ దగ్గరకు వెళ్లి యూరియా బస్తాలు ఇవ్వమని అడుగగా నో స్టాక్ అని తిప్పి పంపించారు. అలాగే నిజామాబాద్ గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో యూరియా చల్లేందుకు యాప్‌లో యూరియా బుక్ చేసుకున్నాడు. వెంటనే కేటాయించిన ఫర్టిలైజర్ షాప్‌కు వెళ్లి అడుగగా యూరియా లేదంటూ వెనక్కి పంపారు. ఇక మరికొన్ని షాప్‌లలో ప్రభుత్వం ప్రకటించిన యూరియా ధర రూ.266 ఉండగా, రూ.300ల నుండి రూ.310ల వరకు విక్రయిస్తున్నారు. రైతులకు యూరియా ఇబ్బందులు తలెత్తకుండా యాప్‌ను తీసుకువస్తే రైతుకు నష్టాలు మిగులగా ఫర్టిలైజర్ నిర్వాహకులకు మాత్రం లాభాలను గడించేలా యాప్ ఉపయోగపడుతుంది. ధర కంటే ఎక్కువ యూరియా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని చెపుతున్న వ్యవసాయ శాఖ అధికారులు ప్రకటనలకే పరిమితమవుతున్నారని కానీ క్షేత్ర స్థాయిలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారు. నిత్యం ఫర్టిలైజర్లను పర్యవేక్షించాల్సిన వ్యవసాయాధికారులు అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారాజ్యంగా విక్రయాలు చేపడుతూ రైతులను దోచుకుంటున్నారు. అంతేకాకుండా మండలంలో ఒకే షాప్ లైసెన్స్ మీద రెండు మూడు షాపులను నిర్వహిస్తున్న చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై పలు అనుమానాలకు తావిస్తుంది. ఇప్పటికైన అధిక ధరలకు యూరియా విక్రయించకుండా యాప్‌లో పేరు నమోదు చేసుకున్న రైతులకు యూరి యా బస్తాలు అందేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకోవా లని, అధిక ధరలకు విక్రయిస్తున్న నిర్వాహకుల షాపుల లైసెన్స్ రద్దు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

### యూరియా కోసం వెళ్లితే నో స్టాక్



వారం రోజుల క్రితం యాప్‌లో యూరియా కోసం ఆన్‌లైన్ యాప్‌లో బుక్ చేస్తే నిజామాబాద్‌లోని రేణుక మాతా ఫర్టిలైజర్‌ను కేటాయించారు. తీరా బస్తాల కోసం షాప్ వద్దకు వెళ్లి యూరియా ఇవ్వమంటే నో స్టాక్ అని నిర్వాహకుడు చెప్పాడు. గ త్యంతరం లేక తిరిగి వచ్చి మరోసారి యాప్‌లో యూరియా బుకింగ్ చేసుకున్నా. అధికారులు పట్టించు కోకపోవడంతనే ఫర్టిలైజర్ నిర్వాహకులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు.

తంగళ్లపల్లి మల్లేశం, రైతు, ధర్మారం

# అన్ని సబ్జెక్టులు చదవాలి..

## రాయాలిగత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి
## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
## అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ

**ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త :** పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరిం చాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని తెలిపారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్ లో స్థిరపడిన తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలివిద్యాలయంపైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈలు నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.



# నేటి నుంచి
# శివ కేశవ జాతర మహోత్సవం

## శంభు స్వామి జాతరకు ఆలయం ముస్తాబు
## 1018 సంవత్సరాల చరిత్ర గల శివకేశవ ఆలయం
## శివుడు కేశవుడు ఎదురు ఎదురుగా ఉన్న ఆలయం చాలా అరుదు

**చొప్పదండి, ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని అత్యంత ప్రశస్తి కలిగిన పురాతన శివకేశవ ఆలయం శంభు స్వామి జాతరకు అన్ని రంగులతో ముస్తాబయింది ఈ మేరకు వివేకానంద యూత్ క్లబ్ వంశపారంపర్య అర్చకుల ఆధ్వర్యంలో ఏర్పాట్లను పూర్తి చేశారు. చొప్పదండి పట్టణంలో వెలసిన ఈ శివకేశవ ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. క్రీస్తుశకం ఒక వెయ్యి తొమ్మిది లో శాసనం ఈరోజు శివ కేశవ ఆలయానికి నిదర్శనం అని చెప్పుకోవచ్చు ప్రస్తుతానికి ఈ ఆలయం ఒక వెయ్యి 18 సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నది శివుడు కేశవుడు ఎదురు ఎదురుగా ఉన్న ఆలయాలు చరిత్రలోనే ఎక్కడ కూడా కానరాదు అది చాలా అరుదుగా ఈ ఎదురెదు రుగా ఉన్న ఆలయాలు ఉంటాయి. చొప్పదండి పట్టణంలో వెలసిన ఆలయంలో శివుడు కేశవుడు ఎదురెదురుగా ఉండడం ఇక్కడ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు ఎందరో భక్తులకు కొంగు బంగారంగా వెలుతున్న శివకేశవ ఆలయానికి ఆదివారం జాతర ఏర్పాట్లను పూర్తి చేశారు. చొప్పదండి పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాలతో పాటు చుట్టుపక్కల మండలాల భక్తులు కూడా జాతరలో పాల్గొని శంభు స్వామిని దర్శించుకుంటారు రాతితో కట్టిన ఈ కట్టడానికి ఎంతో విశిష్టత ఉంది కళ్యాణి చాళుక్యుల సామ్రాజ్యంలో చొప్ప ధ్యాండిగా వెలసిలేన ఈనాటి చొప్పదండికి విశేష ప్రాధాన్యత సంచరించుకుంది శాసనాల ద్వారా లభించిన ఆధారాలతో చొప్పదండి పట్టణములోని మేలకుంట సమీపంలో క్రీస్తు శకం 922లో చాళుక్య రాజుల్లో ఆహవ మల్ల దేవ గురుధాంకితుడైన రెండవ తైలపుని కాలానికి చెందిన దుగ్గిరాముడిగా పేరుగాంచిన అధికారి కూతురైన అచ్చవ్వ పేరిట ఈ ప్రాంతంలో శాసనం లభించింది ఇరువలేండిగా బిరుదున్న సత్యశ్రమ కళ్యాణ చాళుక్య ప్రభు కాలంలో దేవకబ్బే అనే ఆమె క్రీస్తు శకం 1000 9 లో వేసిన ఒక శాసనమే ఈనాటి శివకేశవ ఆలయంగా చరిత్రపుటల్లో నిలిచింది ఈ శాసనం దేవబ్బే రూపొందించింది ఈ శివకేశవ ఆలయం విశాలమైన ప్రాకారాల మధ్య పెద్ద పెద్ద శిలలతో నిర్మితమై తూర్పు వైపు ముఖ ద్వారం ఉన్నది గర్భగృహం అర్ధమండపం ఒకదానిని ఆనుకొని మరొకటిగా ఉన్న నిర్మాణాల గర్భగృహముపై మెట్లతో కూడుకొని పిరమిడ్ ఆకారముతో క్రమంగా పైకి సన్నగా గల చాళుక్య శివకేశవ ఆలయాలు కలవు ప్రాకారము రాతితో నిర్మింపబడి మధ్యలో సొరంగ మార్గము పొందుట దీని ప్రత్యేకతగా చెప్పవచ్చు దేవాలయమునకు దక్షిణ దిశగా జనం మేజయుని కాలము నాటి యజ్ఞం కలదు ఇది 11 గజముల పొడవులతో చతురస్రాకారముగా ఉన్నది దేవాలయ కోనేరుగా ప్రాముఖ్యం పొందింది దక్షిణ దిశలో వీరభద్ర స్వామి ఆలయము మండపముకు ఎదురుగా సేద తీర్చుకుంటున్న నందీశ్వరుడు ఉండడము ఇక్కడ విశిష్టతగా చెప్పుకుంటారు పూర్వీకుల కథనం ప్రకారం దక్షిణ దిశలో వీరభద్ర స్వామి ఆలయము పూర్వీకుల కథనం మేరకు ఇక్కడ వెలిసిన శివలింగం ఇసుక రేణువులతో తయారు చేసినదని తెలుస్తుంది ఈ నెల 22న ఆదివారం నిర్వహించే శంభు స్వామి జాతర మహోత్సవానికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలను తీసుకుం టున్నామని ఎస్సై నరేష్ రెడ్డి తెలిపారు.



# పెద్దపల్లిలో భారీ మెగా జాబ్ మేళా

## -పోస్టర్‌ను ఆవిష్కరించిన కల్వకుంట్ల కవిత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను శనివారం ఆమె హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి బండారి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ మహత్తర కార్యక్రమం జరగనుంది. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా 50కి పైగా ప్రముఖ కంపెనీలతో ఈ మేళాను ఏర్పాటు చేస్తున్నారు. టెన్త్ క్లాస్ నుండి పీజీ వరకు చదువుకున్న అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కవిత ఆకాంకించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. యువతకు ఉపాధి, ఆర్థిక స్వావలంబన, సామాజిక భద్రత కల్పించడమే తమ ప్రధాన లక్ష యమని స్పష్టం చేశారు. ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం



లభించే వరకు తెలంగాణ జాగృతి తన వంతు కృషిని, పోరాటాన్ని కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీనాచారి, నాయకులు మధు, వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్ ప్రతినిధులు చందర్, శైలేష్, ప్రభు, సత్యం పాల్గొన్నారు. అలాగే జాగృతి నాయకులు మహేష్, సాగర్, మల్లేష్, రాజు, సంజు, నవీన్ గౌడ్, పలువురు కార్యకర్తలు, యువజన ప్రతినిధులు పాల్గొన్నారు.

# కవయిత్రి బాచుశేని రాజేశ్వరికి ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త:

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో శనివారం ఘనంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, జానపద అకాడమీ పొత్తూరి హరికృష్ణ సారథ్యంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో భాగంగా కవయిత్రి, పెద్దపల్లికి చెందిన బొమ్మదేని రాజేశ్వరిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అచ్చమైన, స్పష్టమైన తెలుగు పదాలతో సామాజిక అంశాలపై ఆమె రాసిన కవితలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తెలుగు అకాడమీ చైర్మన్ (ఆంధ్రప్రదేశ్) పొత్తూరి హరికృష్ణ, బాల సాహిత్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ఆర్.డి. విల్సన్, నారంశెట్టి ఉమామహేశ్వరరావు



తదితరులు కవయిత్రి రాజేశ్వరిని శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రంతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కవయిత్రి రాజేశ్వరీకి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులు మంచి మార్కులతో పేరు తెచ్చుకోవాలి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ పాల్గొని పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ రాబోయే పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి మార్కులు సాధించడానికి కష్టపడి చదవాలని మంచి మార్కులతో పాఠశాలకు అలాగే గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరినారు అలాగే ప్రధాన ఉపాధ్యాయురాలు వి పద్మ మాట్లాడుతూ అందరు విద్యార్థులు స్పెషల్ క్లాస్ కు తప్పనిసరిగా హాజరు అయ్యేవిధంగా తల్లిదండ్రులు చూడాలని అలాగే వారికి ఇంటిదగ్గర చదవడానికి ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని విద్యార్థులను టీవీలకు మొబైల్ ఫోన్లకు అదేవిధంగా ఫంక్షన్లకు దూరంగా ఉండే విధంగా చూడాలని విద్యార్థులకు సాత్వికమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని కోరారు విజయలక్ష్మి ్మ పేరెంట్ మాట్లాడుతూ విద్యార్థులను చక్కగా చదివే విధంగా చూస్తామని తెలిపినారు ఈ కార్యక్రమంలో స్థానిక వార్డ్ మెంబర్ దూలం సదానందం, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

గోవిందరావుపేట ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను జయప్రదం చేయాలని, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం మీడియాతో నాగమణి మాట్లాడుతూ, ఉదయం 11:00 గంటలకు కన్నాయిగూడెం మండలం దేవాదుల ప్రాజెక్టు పర్యటనకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున ములుగు జిల్లాలోని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ మహిళా నాయకులు అందరూ బతుకమ్మ చీరలు కట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ఆహ్వానం పలికి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# పొలంలో కనికిరెడ్డి బాపు గుండెపోటుతో మృతి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రానికి చెందిన కనికి రెడ్డి బాపు సింగరేణి కార్మికునీగా పనిచేసి 8 సంవత్సరాల క్రితం మెడికల్ అన్ఫిట్ అయి గ్రామంలో వ్యవసాయం చేసుకుంటున్నారు శనివారం పొలం వద్ద ఆవులకు గడ్డి కోస్తూ గుండెపోటుతో మరణించగా పొలం పక్కన ఉన్న పలకల మల్లారెడ్డి చూసి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు మృతునికి భార్య రాజమల్లమ్మ, కొడుకు కిషోర్, కూతుళ్లు శైలజ శిరీష ఉన్నారు మృతుడు స్థానిక సర్పంచ్ సతీష్ కు చిన్నబాబు కనికిరెడ్డి బాపు పార్థివ దేహానికి గ్రామ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ నివాళులు అర్పించి శోకసముద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# కన్నుల పండువగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణ మహోత్సవం

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం తేలుకుంట గ్రామంలో శనివారం శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండువగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడగా, ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు.తీర్థప్రసాద వితరణ తో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసింది.ఈ సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న జంటలతో హోమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు దావు సంపత్ రెడ్డి దంపతులు హోమంలో పాల్గొన్నారు. వారితో పాటు ఆంజనేయులు,కనక చారి,రాజన్న పెద్దపల్లి సత్యనారాయణ, మల్లేశం,మెండ పోశాలు,శ్రీనివాస్,లక్ష ్మణ చారి, అశోక్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# సెంటినరీ కాలనీలో దారుణం

## -పాత కక్షలతో వ్యక్తి దారుణ హత్య

రామగిరి ప్రభాతవార్త:





పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీకాలనీలో శనివారం దారుణ ఘటన చోటుచేసుకుంది. బేగంపేట గ్రామానికి చెందిన మొలు గూరి కొమురయ్య(60) అనే వ్యక్తి కత్తిపోటుకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు ప్రకారం సుల్తానాబాద్ మండలం నారాయణరావుపేట కు చెందిన కొమురయ్య తమ్ముడు సత్తయ్య సెంటినరీకాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో జరుగుతున్న పెళ్లి వేడుకకు హాజరయ్యాడు. ఈ సమయంలో వారి బంధువు పాత విభేదాల కారణంగా అతనిపై కత్తితో దాడి చేయడానికి ప్రయత్నించాడు. ఈ దాడి చేయగా సత్తయ్య కుడి చెయ్యికి గాయమైంది.ఈ ఘటనను గమనించిన కొమురయ్య మధ్యలోకి కెళ్లి అడ్డుకునే ప్రయత్నం చేయగా, దుండగుడు అతనిపైనే కత్తితో దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన కొమురయ్య ఘటన స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు.సమాచారం అందుకున్న రామగిరి పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్ఐ టి శ్రీనివాస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. బేగంపేట గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ కార్మికుడు బుర్ర రాజకొమురయ్య అనే వ్యక్తి తన భర్తపై కత్తి తో దాడి చేసి హత్య చేశాడని మృతుడు కొమురయ్య భార్య లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాద్ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

# లింగంపల్లిలో ఇసుక అక్రమ రవాణా

ట్రాక్టర్ పట్టివేత

పుల్లూరి మహేష్ పై కేసు నమోదు

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచిత ఇసుక రవాణా పేరుతో .. వేములవాడ రూరల్ మండలం లింగంపల్లి గ్రామ కేంద్రంగా అక్రమ ఇసుక రవాణా కొద్దిరోజులుగా యదేచ్ఛగా సాగుతోంది. రెవెన్యూ అధికారుల కళ్ళు కప్పి, కొందరు ట్రాక్టర్ యజమానులు అనుమతులు లేకున్నా, ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసులు ఈ వ్యవహారానికి అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నిస్తున్న, కొందరు ప్రజా ప్రతినిధులు అక్రమ ఇసుక రవాణా దారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. వివరాల్లోకెళ్తే రూరల్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో మండల రెవెన్యూ అధికారులు శనివారం ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలింపుకు అనుమతించారు. దీన్ని ఆసరాగా చేసుకున్న కొందరు ట్రాక్టర్ యజమానులు రెవెన్యూ అధికారుల నుంచి ఎలాంటి అనుమతి లేకపోయినా, అనుమతి ఉన్నట్లుగానే అధికారులను బురిడీ కొట్టించి ఇసుకను తరలించారు. ఈ విషయాన్ని గమనించిన రూరల్ మండల పోలీసులు అనుమతి లేని ట్రాక్టర్ ని పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనిపై విచారణ చేపట్టిన ఎస్ఐ వెంకటర్నాజ, ఇసుక అక్రమ తరలింపుకు కారణమైన ట్రాక్టర్ యజమాని పుల్లూరి మహేష్ పై కేసు నమోదు చేసి, ట్రాక్టర్ ను సీజ్ చేశారు. ఇదిలా ఉంటే ఇప్పటివరకు అనుమతి లేకుండా ఇసుక తరలించిన ఘటనలో, బాధ్యులపై కేసు నమోదు చేసి, రిమాండ్ కు తరలించిన పోలీసులు, ప్రస్తుత ఈ కేసులో మాత్రం నోటీసులు అందజేసి చేతులు దులుపు కున్నట్లు విమర్శలు ఉన్నాయి.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**మేడిపల్లిలో కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

**39 మంది లబ్ధిదారులకు లాభం**

మేడిపల్లి, ప్రభాతవార్త:



పేద ప్రజల అభ్యున్నతికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం మేడిపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో 39 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయని చెప్పారు. ఆర్థికంగా బలహీన వర్గాలకు తోడ్పడే లక్ష్యంతో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పెళ్లి ఖర్చులకు సహాయం అందిస్తున్నట్టు వివరించారు. రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, ఉచిత విద్యుత్ సరఫరా, పంటల బీమా వంటి పథకాలు సమర్థవంతంగా అమలు అవుతున్నాయని తెలిపారు. మహిళల సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం, గృహలక్ష్మి పథకం ద్వారా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం, రూ.500లకే గ్యాస్ సిలిండర్ వంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. మేడిపల్లి మండల కేంద్రంలో సుమారు 45 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు, మండలవ్యాప్తంగా 400కు పైగా ఇళ్ల నిర్మాణం జరుగుతోందని తెలిపారు. బేస్మెంట్ స్థాయిలో ఉన్న ఇండ్లకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించినట్లు, ఇంటి లేని నిరుపేదలకు ప్రాధాన్యత ఆధారంగా ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల గ్లోబల్ సమ్మిట్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు బహుళజాతి సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నారని, ఐటీ, ఔషధ తయారీ, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్లు, తయారీ రంగాల్లో వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయని తెలిపారు. ఈ పెట్టుబడులతో లక్షలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మేడిపల్లి మండల ప్రజల చిరకాల కోరిక నెరవేర్చుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరైందని, రానున్న రోజుల్లో మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.




## విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

**సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య**

కోరుట్ల, రూరల్, ప్రభాత వార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సోషల్ వెల్ ఫేర్ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 22వ తేదీన టీజీ సెట్ 2026ప్రవేశ పరీక్ష రాసే 1,82,061మంది విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆత్మ విశ్వాసంతో ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయాలని గురుకులాలు అంటేనే సరస్వతి నిలయాలుగా క్రమశిక్షణకు మారు పేరుగా విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి మరియు వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ ముందుకు సాగుతున్నాయని విద్యార్థులు పరీక్షల్లో తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి ఉన్నత శిఖరాలను అధిరోహించి గురుకులాల ఖ్యాతిని నిలబెట్టాలని అకాంక్షిస్తూ సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కృష్ణ ఆదిత్య విద్యార్థులకు, తల్లి దండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సనకు సన్మానం

కోరుట్ల, ప్రభాత వార్త కోరుట్ల



మున్సిపల్ చైర్ పర్సన్ గా నియామకమైన తిరుమల గంగాధర్ వసంత ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి విజయ్ ఆజాద్ శాలవాతో సత్కరించి సన్మానించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షుడు ఎగ్యారపు మురళి జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల గంగాధర్ పాల్గొన్నారు.

## వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమం ఘనంగా ముగింపు

భీమారం, ప్రభాతవార్త:

భీమారం మండల గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల కోసం నిర్వహించిన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నేటితో విజయవంతంగా ముగిసింది. గ్రామీణాభివృద్ధి దిశగా వార్డు సభ్యుల సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిక్షణను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నీరజ మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి, పారదర్శక పరిపాలన, పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల బాధ్యతలు మరియు హక్కులపై సమగ్ర అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. శిక్షణ ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా, పారదర్శకంగా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. శిక్షణ కార్యక్రమంలో ట్రైనర్స్ రవీందర్, ఆదిరెడ్డి, పూజిత, అపర్ణ మార్గదర్శకత్వం వహించగా, కార్యదర్శులు దివ్య, ప్రవీణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. వార్డు సభ్యులు ఆసక్తిగా పాల్గొని పలు అంశాలపై సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ శిక్షణతో గ్రామ పాలనలో నాణ్యత పెరిగి, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని అధికారులు పేర్కొన్నారు.



## విచక్షణ రహిత ఎరువుల వినియోగం హానికరం

**జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ హెచ్చరిక**

మేడిపల్లి, ప్రభాతవార్త :



మేడిపల్లి రైతు వేదికలో అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ (ఆత్మ) ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల యాజమాన్యం, సమతుల్య వినియోగంపై అవగాహన శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ మాట్లాడుతూ, రైతులు సిఫారసు మోతాదులోనే ఎరువులు, ముఖ్యంగా యూరియాను వినియోగించాలని సూచించారు. అధిక పరిమాణంలో యూరియా వాడటం వలన మొక్కలలో తీపి పదార్థాలు పెరిగి, అవి పురుగులు మరియు వ్యాధులను ఆకర్షించే ప్రమాదం ఉందని తెలిపారు. ఫలితంగా పంటలు రోగాల బారిన పడి, ఎక్కువ పెట్టుబడి పెట్టినా తక్కువ దిగుబడి రావచ్చని ఆయన రైతులకు వివరించారు. మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ మాట్లాడుతూ, మేడిపల్లి ప్రాంతం మున్సిపాలిటీలకు సమీపంలో ఉండటంతో వ్యవసాయంతో పాటు కూరగాయల సాగుపై దృష్టి సారిస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. రైతుల స్థిరాభివృద్ధి కోసం సమతుల్య ఎరువుల వినియోగం, శాస్త్రీయ పద్ధతుల అనుసరణ అత్యంత కీలకమని కార్యక్రమంలో నిపుణులు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో తినివీలు మంజుల, స్రవంతి, మేడిపల్లి ఉపసర్పంచ్ అర్జున్, రైతులు నరేష్, శ్రీనివాస్ రెడ్డి, గంగారెడ్డి, పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో కత్తితో దాడి

కోరుట్ల, రూరల్, ప్రభాత వార్త

పాత కక్షలతో కత్తితో దాడి చేసిన ఘటన గ్రామాన్ని ఉలిక్కి పడేలా చేసింది. వివరాల్లోకి వెలితే జోగిన్ పెల్లి గ్రామంలో నల్ల నవీన్ తండ్రి గంగాధర్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ముక్కెర గంగారెడ్డిని ఒంటరిగా ఉండటం చూసి అతనిపై చేతులతో దాడి చేసి అతనిని ఎలాగైనా చంపాలని రాత్రి 9గంటల సమయం లో నల్ల నవీన్ తండ్రి గంగాధర్ తను ముందుగా తెచ్చుకున్న కత్తిని తీసుకొని ముక్కెర గంగారెడ్డిని చంపాలని అతని ఇంటికి వెళ్ళగా అక్కడ గంగారెడ్డి లేకపోవడంతో అతని తల్లి ముక్కెర వెంకటరాజు నవీన్ ను కత్తి తో ఎందుకు వచ్చావు అని అడగగా నవీన్ ఆవేశంతో కత్తితో దాడి చేయగా ఆమెకు తలకు ఎడమ కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. గంగారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడు నల్ల నవీన్ తండ్రి గంగాధర్ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.

## భీమారం మండల కేంద్రంలో ఘనంగా ముగిసిన భీమేశ్వర స్వామి జాతర

భీమారం, ఫిబ్రవరి 21: భీమారం



మండల కేంద్రంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో గురువారం ప్రారంభమైన జాతర వేడుకలు ఆద్యంతం భక్తి శ్రద్ధలతో కొనసాగి నేటితో విజయవంతంగా ముగిశాయి. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. జాతర సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, యజ్ఞాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. వివిధ ధార్మిక కార్యక్రమాలు, భజన కార్యక్రమాలు జాతర వాతావరణాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దాయి. అదేవిధంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించగా, వేలాది మంది భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. భక్తుల కోసం తాగునీరు, శానిటేషన్, భద్రత తదితర సౌకర్యాలను ఏర్పాటు చేశారు. జాతర కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు సమన్వయంతో, అంకితభావంతో నిర్వహించడంతో భక్తుల ప్రశంసలు అందుకున్నారు. గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొని జాతర విజయవంతానికి తోడ్పడ్డారు. భక్తి పారవశ్యంలో నిర్వహించిన భీమేశ్వర స్వామి జాతర ఈసారి మరింత వైభవంగా సాగి, భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది.

## ఇందిరమ్మ గృహప్రవేశం

ముస్తాబాద్ ప్రభాత వార్త

పోత్గల్ గ్రామ సర్పంచ్ పెద్ది గారి యాదమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యములో నూతన ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు అన్నమనేని రాజు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ లు కేసుగాని చంద్ర మోళి, మామిండ్ల ఆంజనేయులు, వార్డ్ సభ్యులు జంగా రాజు, బండ రమేష్, గ్రామ కార్యదర్శి హాపర్ పాల్గొనడం జరిగింది.



# పాస్ మార్కులు ఇచ్చారు... ఫస్ట్ క్లాస్ మార్కులు వచ్చేలా పని చేయాలి

- ప్రజా ప్రభుత్వంలో వేగంగా అభివృద్ధి చేస్తున్నాం.
- మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ప్రభుత్వ విప్






**వేములవాడ, ప్రభాతవార్త:**

వేములవాడ పట్టణ ప్రజలు మనకు పాస్ మార్కులు ఇచ్చారని, రానున్న రోజుల్లో ఫస్ట్ క్లాస్‌మార్కులు పొందేలా పని చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముందుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన మున్సిపల్ పాలక వర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం ధ్యేయంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని అన్నారు. ఎన్నికలలో మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగిరేలా ఆశీర్వదాలు అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. వేగంగా విస్తరిస్తున్న వేములవాడలో సకల వసతులు కల్పించాలని, గత రెండు సంవత్సరాలుగా జరుగుతున్న అభివృద్ధి కొందరికి కనిపించడం లేదని, వారికి మనం చేస్తున్న అభివృద్ధి కళ్లకు కనిపించేలా వాడవాడలా అభివృద్ధి చేయాలని అన్నారు. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 వరకు ఉచిత విద్యుత్, రైతు రుణ మాఫీ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుపోతే ముందుకు పోవాలన్నారు. వేములవాడలోని అన్ని వార్డుల్లో అభివృద్ధికి నూతన పాలక వర్గం పాటు పడుతుందన్నారు. నూతన పాలక వర్గం ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చింతకానిలో పచ్చదనం వైపు అడుగులు ఉపాధి హామీ నిధులతో నర్సరీ ఏర్పాటు

చింతకానిలో నర్సరీ పనుల ప్రారంభం
పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవుదాం
నర్సరీని ప్రారంభించిన సర్పంచ్ రేవెల్లి పద్మ

**కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం చింతకాని గ్రామ పంచాయతీలో పచ్చదనాన్ని పెంపొందించే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో నర్సరీని ఏర్పాటు చేశారు. ఈ నర్సరీ పనులను గ్రామ సర్పంచ్ రేవెల్లి పద్మ సమ్మయ్య మరియు ఉప సర్పంచ్ కాటారపు రాకేష్ గౌడ్ శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామాల్లో పచ్చదనం వెల్లివిరియాలని, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన హరితహారం లక్ష్యంగా ఈ నర్సరీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు పర్యవేక్షణలో ఉపాధి హామీ కూలీలు ప్లాస్టిక్ సంచులలో మట్టిని నింపి, విత్తనాలు నాటడానికి సిద్ధం చేస్తున్నారు. ఈ నర్సరీలో వివిధ రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు మరియు నీడను ఇచ్చే మొక్కలను పెంచుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ రేవెల్లి పద్మ మాట్లాడుతూ.. గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఉపాధి హామీ నిధులను సద్వినియోగం చేసుకుంటూ గ్రామంలో నర్సరీని ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రపంచ తెలుగు కవుల మహాసభలో పాల్గొక్నవి రచయిత పుట్టకొక్కుల రవీందర్

**చిట్యాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని జడల్ పేట గ్రామ శివారు భీష్మ నగర్ కాలనీకి చెందిన కవి రచయిత చిత్రలేఖన ఆర్టిస్ట్ పుట్టకొక్కుల రవీందర్ ప్రపంచ తెలుగు కవుల మహాసభలలో పాల్గొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ప్రపంచ తెలుగు కవుల మహాసభలు శనివారం జరిగాయి. పొట్లూరి హరికృష్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సుమారు 500 మంది కవులు, కళాకారులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు , పొట్లూరి హరికృష్ణ లేనిన్ శ్రీనివాస్ , తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రపంచ కవిత్వంలో కవిత్వమే తమ ప్రపంచం గా జీవిస్తూ మానవ వికాసానికి సమాజ, ప్రకాశానికి, సాహితీ సృజన చేస్తున్న రవీందర్ ను ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. తెలుగు భాష సౌందర్యాన్ని తన రచనలతో స్ఫూశిస్తున్న రవీందర్ ను ప్రపంచ తెలుగు కవుల సంఘం, త్రివర్ణ ఫౌండేషన్ అభినందిస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రశంస పత్రం, జ్ఞాపకను అందజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

**కాటారం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలానికి చెందిన తడకల రాములు కుమార్తె శృతి, వినోద్ కుమార్‌ల వివాహ వేడుక శనివారం కాటారం కేంద్రంలోని బిఎల్ ఎం గార్డెన్‌లో వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మంథని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత పుట్ట మధుకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కళ్యాణ మండపానికి చేరుకున్న ఆయనకు వధూవరుల కుటుంబ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పుట్ట మధుకర్ నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించి, వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట మధుకర్ వెంట బిఆర్ఎస్ కాటారం మండల అధ్యక్షులు జోడు శ్రీనివాస్, కాటారం, ప్రతాపగిరి సర్పంచ్ లు పంతకాని సడవలి, వూర వెంకటేశ్వరరావు, కాటారం ఉప సర్పంచ్ కొండగొర్ల బాణయ్య, ఉప్పు సంతోష్, తైనేని సతీష్, ఎస్ కె మున్నా, గంట శ్రావణ్, వంగల రాజేంద్రచారి, కూర దేవేందర్, రామిల్ల రాజు, ఎండి ముంబైజ్, ఎండీ జమీర్ మరియు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచి నీటి పైపు లైన్‌కు మరమ్మతులు పనులు

**మొగుళ్లపల్లి, ఫిబ్రవరి 21, ప్రభాత వార్త:**

మండల కేంద్రంలో మంచినీటి పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తు పనులను చేపట్టారు. గ్రామంలో పైప్ లైన్ ల ద్వారా నిరంతరం గ్రామ ప్రజలకు మంచినీటి వసతిని కల్పిస్తానని ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటనానని చాట్ల విజయ అన్నారు. నిరంతరం శానిటేషన్ పనులను కొనసాగిస్తూ,గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతానని,గ్రామంలో విద్యుత్ బల్బులు ఏర్పాటు కృషి చేస్తానని, సైడ్ డ్రైనేజీ వ్యవస్థ, సీసీ రోడ్ల నిర్మాణం, నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పనులను కల్పించేందుకు కృషిచేసి అన్నారు.

## ఉచిత శిక్షణ దరఖాస్తులు

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా వివిధ ఉద్యోగాలకు అందిస్తున్న ఉచిత శిక్షణ దరఖాస్తులు చేసుకునాటకు చివరి తేదీ 22.02.2026( ఆది వారం ) డాక్టర్ కె జగన్ మోహన్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ మరియు దివ్యాంగ నిరుద్యోగులకు రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు ఐదు నెలల పాటు ఎస్సీ స్టడీ సర్కిల్ హనుమకొండ నందు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణకు దరఖాస్తులు చేసుకొనుటకు ఈ నెల 22.02.2026 వరకు ఆన్లైన్లో టీఎస్ స్టడీ సర్కిల్ వెబ్సైట్ నందు దరఖాస్తులు చేసుకోవాలి అన్నారు.

## యూరియా కోసం రైతుల ఆందోళన

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం యూరియా యాప్ లో బస్తాల కోసం బుక్ చేసినప్పటికి బస్తాలు ఇవ్వకపోవడంతో పాటు అధికారులు లేకపోవడముతో అక్కడికి చేరుకొన్న మండలములోని వీణవంక, కోర్కల్, రామకృష్ణాపూర్ తదితర గ్రామాల రైతులు ఆగ్రహంతో చల్లూరు ప్రధాన రహదారిపై బైఠాయించి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకొన్న పోలీసులు వారిని వారింపజేసి బస్తాల కోసం అధికారులతో సంప్రదింపులు జరిపారు.

## హుజురాబాద్ మున్సిపల్ ఉద్యోగులకు సన్మానం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ మున్సిపాలిటీలో 100 శాతం ఆస్తి పన్ను వసూలు చేసిన ముగ్గురు మున్సిపల్ ఉద్యోగులను శనివారం ఘనంగా సన్మానించారు. 100 శాతం పన్ను వసూలులో ముగ్గురు మున్సిపల్ ఉద్యోగులు ఖలీల్ మహమ్మద్, వేల్పుల బాపు, బండ మోహన్ లు తమ వార్డుల్లో 100 శాతం వసూలు చేసి రికార్డు సాధించారు. దీంతో వారిని ప్రోత్సహించేందుకు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, మేనేజర్ రావుల భూపాల్ రెడ్డిలు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ పాల్గొన్నారు.

## రైతుబడి అగ్రి షోలో భూపాలపల్లి రైతుల సందర్శన

**భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**



భూపాలపల్లి కాటారం డివిజన్ పరిధిలో ఉద్యాన పంటలను సాగు చేస్తున్న రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎ. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో 50 మంది రైతులను హైదరాబాద్‌లో శనివారం జరుగుతున్న రైతుబడి అగ్రి షోకు తీసుకువెళ్లారు. ఈ అగ్రి షోలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను రైతులు సందర్శించి, వ్యవసాయ రంగంలో అమలు చేస్తున్న ఆధునిక పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానం, యాంత్రీకరణ విధానాలపై అవగాహన పొందారు. ముఖ్యంగా వ్యవసాయంలో డ్రోన్స్ వినియోగం, ఆధునిక టెక్నాలజీ, స్మార్ట్ ఇరిగేషన్ సిస్టమ్స్, విత్తనాలు ఎంపిక, ఎరువుల వినియోగ విధానాలు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించే సాంకేతిక పద్ధతులను పరిశీలించారు.వ్యవసాయంలో వినియోగిస్తున్న వివిధ యంత్రాలు, పరికరాలు, పంట సంరక్షణలో ఉపయోగించే డ్రోన్లు, విత్తన కంపెనీల ప్రదర్శనలు రైతులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రైతులు నూతన సాంకేతికతను తమ పంటల్లో అమలు చేయాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారి సునీల్ కుమార్ మాట్లాడుతూ, రైతులు ఆధునిక సాంకేతికతను అవలంబిస్తే తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఇలాంటి అగ్రి షోలలో పాల్గొనడం రైతులకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహాదేవ పూర్ ఉద్యాన అధికారి వై. మణి, విస్తరణ అధికారి రామ్ దాస్, వివిధ గ్రామాలకు చెందిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాన్ని చేపడతాం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

నేషనల్ హైవే ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణాన్ని త్వరలోనే చేపడుతామని నూతన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు పేర్కొన్నారు. పట్టణంలోని 11వ, 12,వ వార్డులోని నేషనల్ హైవే ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవడంతో నూతనంగా గెలిచిన కౌన్సిలర్లు రెబ్బాస్ మహేష్ యాదవ్, ముఖీమ్, చైర్మన్ దృష్టికి తీసుకురావడంతో మున్సిపల్ కమిషనర్ టి మోహన్, జువ్వాడి కృష్ణారావుతో కలిసి శనివారం పరిశీలించారు. కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నరసింహారావు సహకారంతో పట్టణంలోని అన్ని వార్డులలో డ్రైనేజీలు, సిసి రోడ్ల నిర్మాణం చేపడతామని చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, వ్యాపారవేత్త ఆడెపు శివకుమార్, జట్టి లక్ష్మణ్ మహమ్మద్ రైస్, డి ఈ



నాగేశ్వరరావు మున్సిపల్ సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు. డ్రైనేజీలు, సిసి రోడ్లకు నిధులు మంజూరు:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఐజీవల విడుదల చేసిన రెండు కోట్ల 90 లక్షల నిధులతో డ్రైనేజీ సిసి రోడ్లు నిర్మిస్తామన్నారు. నేషనల్ హైవే డ్రైనేజ్ నిర్మాణ పనులు కోసం 60 లక్షలు మంజూరయ్యాయని వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# మెట్‌పల్లి వార్త

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం అన్నదానం జరిపారు. లయన్స్ క్లబ్ సభ్యులు గోపిడి జీవన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టినట్లు క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, క్లబ్ జనరల్ సెక్రెటరీ జైపాల్ రెడ్డి, క్యాషియర్ వేములవాడ చంద్రశేఖర్, ఏఎంసి డైరెక్టర్ పుల్లూరి నవీన్, గోపిడి జీవన్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నేరెళ్ల మోహన్ రెడ్డి, సంతోష్, లక్ష్మీనారాయణ, ఆర్గొండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షకొండ గ్రామంలో రైతు శిక్షణ కార్యక్రమం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త**

:మండలంలోని వర్షకొండ గ్రామంలోని రైతువేదికలో సమతుల్య ఎరువుల వినియోగం, నానో ఎరువులు, జీవ ఎరువులు, నేల సార నిర్వహణ అంశంపై శనివారం శిక్షణ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖద్వారా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల వారీగా సరైన ఎరువుల మోతాదులు, యూరియా అధిక వాడకం వల్ల కలిగే నష్టాలు, సమతుల్య ఎన్ పీకే వినియోగం ప్రాముఖ్యత, సూక్ష్మ పోషకాల అవసరం గురించి వివరించారు. అలాగే నానో యూరియా, నానో డీఏపీ వినియోగ విధానం, ఎరువుల ఖర్చు తగ్గించే మార్గాలు, జీవ ఎరువులు, జీవ పురుగు మందుల ప్రయోజనాలు గురించి వివరంగా రైతులకు వివరించారు. వరి కొయ్యలను కాల్చకుండా పొలంలో కలపడం ద్వారా నేల సారం మెరుగుపడుతుందని సూచించారు. అదే విధంగా వరిలో ప్రస్తుతం ఆశిస్తున్న మొగి పురుగు, ఇతర తెగుళ్లను



నిర్మూలన కోసం పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి తెలిపారు. రైతులు శిక్షణలో చురుకుగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఉపసర్పంచ్ తుమ్మల జయ, వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయికృప, సాగర్, వినోద్, రైతులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ తండాలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



మీమండలం తిమ్మాపూర్ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు శనివారం గృహప్రవేశం చేశారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణారావు గృహప్రవేశం చేసిన దంపతులకు నూతన వస్త్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్ రెడ్డి, తిమ్మాపూర్ తాండ గ్రామ శాఖ అధ్యక్షుడు మహిపాల్, సర్పంచులు నాగేష్, ఆనంద్ బోరిగం మహేష్ , జలేష్, గంగారెడ్డి, రెబ్బటి రంజిత్, వాల్గోట్ నరేష్, ఒడ్డే సోమేష్, గణేష్, పవన్, సాయన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

**మెట్పల్లి అర్బన్ ప్రభాతవార్త :**



మెట్పల్లి పట్టణంలోని శ్రీ అన్నమయ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ అను మహిళకి అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరమని పేషెంట్ కుటుంబ సభ్యులు డోనర్ కోసం వెతుకుతూ రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్ ని సంప్రదించగా మెట్పల్లి పట్టణంలోని మైత్రి టైలర్ నిర్వాహకుడు, శాశ్వత రక్తదాత సంకూరి సాగర్ కు శనివారం సమాచారం తెలపగా సాగర్ వెంటనే స్పందించి మెట్పల్లి పట్టణంలోని బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తం ఇవ్వడం జరిగింది అత్యవసర సమయంలో ఫోన్ చేసిన వెంటనే 5 నిమిషాల వ్యవధిలో బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి రక్తదానం చేసిన సంకూరి సాగర్ (మైత్రి టైలర్) ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధాన కర్త ఉదయ్ కుమార్, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ లీకేజీ

### జగిత్యాల జిల్లాలో మూడు రోజులపాటు నీటి సరఫరా నిలిపివేత

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. మెట్‌పల్లి మండలం పరిధిలోని వెంకట్రావుపేట గ్రామం సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడినట్లు అధికారులు గుర్తించారు. ఈ లీకేజీ మరమ్మత్తు పనుల నిమిత్తం మూడు రోజులపాటు నీటి సరఫరాను తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం జానకి తెలిపారు.ఈ మేరకు 23022026 నుండి 25022026 వరకు జిల్లాలోని పలు ప్రాంతాలకు మిషన్ భగీరథ నీరు అందుబాటులో ఉండదని వెల్లడించారు.ఈ నీటి సరఫరా నిలిపివేత కారణంగా కోరుట్ల,జగిత్యాల,ధర్మపురి నియోజకవర్గంపరిధిలోని వెల్గటూర్, ధర్మారం, ఎండపల్లి మండలంలలోని గ్రామాలు, మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీరు సరఫరా చేయడం సాధ్యం కాదని అధికారులు స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా తమ గ్రామాలు, పట్టణాల్లో అందుబాటులో ఉన్న బోరు బావులు లేదా ఇతర ప్రత్యామ్నాయ నీటి వనరులను వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మరమ్మతు పనులు వేగంగా పూర్తిచేసి, తిరిగి యథావిధిగా నీటి సరఫరా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాక ఇంజనీర్ ఎం జానకి ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్

### -- జిల్లా స్థాయికి సాయి కృష్ణ ఎంపిక

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

స్థానిక జమ్మికుంట మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జమ్మికుంట (బాలుర) ఉన్నత పాఠశాల విద్యార్థి మిడిదొడ్డి సాయి కృష్ణ ప్రతిభ చాటారు. మండలంలోని 12 ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరైన ఈ పోటీలో సాయి కృష్ణ ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు విజేతకు బహుమతి ప్రదానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ బాబు మాట్లాడుతూ... సమాజంలోని మూఢ విశ్వాసాలను తొలగించి, ఆధునిక సాంకేతిక నైపుణ్యాల వైపు మళ్లడమే సైన్స్ యొక్క అసలు ఉద్దేశమని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. మండల ఫిజిక్స్ ఫోరం అధ్యక్షులు ఎం. స్వామి మాట్లాడుతూ... భూమి నుంచి అంతరిక్షం వరకు ప్రతిది సైన్స్‌తోనే ముడిపడి ఉందన్నారు. సైన్స్ అంటే కేవలం చదవడం కాదు, నిరంతర అన్వేషణ, ప్రయోగాలు, కృత్యాలు చేయడం అని ఆయన స్పష్టం చేశారు. సామాజిక రుగ్మతలను రూపుమాపే దిశగా విద్యార్థులు సైన్స్ రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. మండల ఫిజిక్స్ ఫోరం టీచర్లు సంతోష్ కుమార్, ఎం. స్రవంతి మాట్లాడుతూ... గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను చదివి, వారిని స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. సాయి కృష్ణ సాధించిన ఈ విజయానికి జమ్మికుంట టౌన్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## గురుకుల పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**

మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు పెద్దాపూర్ ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్ సభ్యులు శనివారం ప్రోత్సాహక బహుమతులు అందచేశారు.ఈసందర్భంగా పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సభ్యులు సందర్శించి,ఇంటర్,పదవతరగతి విద్యార్థులను సమావేశపరిచి పరీక్షలకు సన్నద్ధం కావడానికి పాటించాల్సిన మెళకువలను, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.అలాగే గత సంవత్సరం 10వ తరగతి లో మొదటి ర్యాంక్ సాధించిన పి.సిద్ధార్థ కు రూ.10 వేల నగదు బహుమతి అందించడం జరిగింది.గత ఏడాది ప్రతి తరగతిలో మొదటి శ్రేణి సాధించిన విద్యార్థులకు స్కూలు బ్యాగు,షూలు అందజేశారు.అలాగే 10వ తరగతి,ఇంటర్ పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం జరిగింది. విద్యార్థులంతా క్రమ శిక్షణ తో కలిసి మెలిసి ఉంటూ మంచిగా చదువుకోవాలని , ఏదైనా అవసరం ఉంటే మా వంతు సహకారం మేము అందించగలమని పోస్ట సభ్యులు తెలియజేశారు.ఈసమావేశంలో పోస్ట ప్రెసిడెంట్ రమణ,సభ్యులు రఘోత్తం రెడ్డి, లింగయ్య,సిరిపురం శ్రీనివాస్,చెన్న ప్రవీణ్, అల్లూరి మహేందర్ రెడ్డి,గంగాధర్,పాఠశాల ప్రిన్సిపాల్ మాధవీలత,ఏ టి పి. మహిపాల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త

## క్రమశిక్షణ,నిబద్ధతతో పనిచేస్తూ ప్రజల మన్నలను పొందాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: క్రమశిక్షణ నిబద్ధత పనిచేస్తూ ప్రజల మన్నాలను పొందాలని జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మూడ్ రిజర్వ్,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించారు.పరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను అదనపు ఎస్పీ చంద్రయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే



కనీసం ఒక అరగంట వ్యాయామం చేయాలని అన్నారు.సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానేయాలని అన్నారు.రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని తెలిపారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు. ఈ పరేడ్ లో ఆర్ ఐ లు సి ఐ లు కృష్ణ, మధుకర్,యాదగిరి, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఛలో సెక్రటేరియట్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ఆర్టీసీ ఉద్యోగ సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ నాయకులు బానయ్య అన్నారు. శనివారం ఆర్టీసీ డిపో ఎదుట ఛలో సెక్రటేరియట్ వాల్ పోస్టర్లను నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 24న ఇందిరాపార్క్ వద్ద జరిగే చలో సెక్రటేరియట్ ఆర్టీసీ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేతన సవరణ 30!! ఫిట్మెంట్ తో అమలు చేసి, పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఆర్టీసీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని



కేటగిరీలలో పని చేస్తున్న ఉద్యోగులపై అధిక పనిభారాలు తగ్గించాలన్నారు .మహిళా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలన్నారు. అన్ని కేటగిరీలలోని ఖాళీలను భర్తీ చేయాలన్నారు. రిటైరైన ఉద్యోగుల బకాయిలను చెల్లించాలన్నారు . ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్, తిరుపతి, శ్రీనివాస్, లక్ష్మణ్, శ్రీకాంత్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

## 12 వ రోజుకు చేరిన రైతు దీక్ష

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని పెద్దలింగాపూర్ లో సాగు నీటి కోసం రైతులు చేస్తున్న దీక్ష శనివారంతో 12వ రోజుకు చేరుకుంది.అసంపూర్తిగా ఉన్న కాలువ పనులు పూర్తి చేసే వరకు దీక్ష విరమించబోమని రైతులు తెగేసి చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో రామన్న పల్లె సర్పంచ్ అనిల్,ఉప సర్పంచులు ఎల్లవేణి రమేష్,గణపురం శ్రీనివాస్,రైతులు కరికె నవీన్ కుమార్ మెడుదుల ఎల్లాస్, పయ్యావుల బాలయ్య కమటం రవి, పయ్యావుల రాజమణి, అక్కి రాజవ్వతో పాటు దాదాపు 100 మంది రైతులు పాల్గొన్నారు.

## బయోగ్యాస్ భూమి పూజ విజయవంతం చేయాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారధ్యంలో ఆదివారం గంభీరావుపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేస్తున్న బయోగ్యాస్ ప్లాంట్ భూమి పూజ విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి కటకం మృత్యుంజయం పిలుపునిచ్చారు. భూమి పూజకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క లతోపాటు పలువురు మంత్రుల బృందం హాజరుకానునట్లు తెలిపారు. మంత్రుల పర్యటనపై శనివారము స్థానిక నివాస గృహంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో సిఎస్పి గ్యాస్ కు అనుగుణంగా దాని స్థానంలో సిపిజి గ్యాస్ ఉత్పత్తి చేసి, మన దేశంతో పాటు ఇతర దేశాలకు పంపిణీ చేయాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రోత్సకాన్ని అందించి బయో గ్యాస్ ఉత్పత్తికి శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగా రాష్ట్రంలో మొట్ట మొదటి బయో గ్యాస్ ప్లాంట్ మన మండలంలో ఏర్పాటుకు అవకాశం వచ్చిందన్నారు. దీని వలన రైతులకు వరి పంట కంటె అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. ఉత్సవము ఉన్న రైతులు గ్రాస్ పంట దిగిబడి చేయడానికి మందుకు వస్తే వారి భూములను 10 సంవత్సరాల పాటు లీజుకు తీసుకుని, సేంద్రీయ ఎరువులను సంస్థ నుండి అందించడం జరుగుతుందన్నారు. గ్రాస్ చేతికి వచ్చిన అనంతరం క్వింటాల్ చొప్పున సేకరించి వారికి డబ్బులను అందించడం జరుగుతుందన్నారు. దీని వలన రైతులకు పంట కోసం కష్ట పడాల్సిన పనిభారం తగ్గడంతోపాటు, సరిపడు నీరు ఉండి ఒకసారి విత్తనం నాటితే 10 సంవత్సరాల పాటు అదే దిగుబడి ఇస్తుందన్నారు. దీనిని మండలంలోని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇట్టి బయో గ్యాస్ ప్లాంట్ భూమి పూజకు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కతో పాటు మంత్రులు వస్తున్నందున ఇట్టి కార్యక్రమానికి రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయ వంతం చేయడంతో పాటు తమ సందేహాను నివృత్తి చేసుకోవాలని కోరారు. చేసుకుని విజయవంతం చేయాలని కోరారు. బయో గ్యాస్ భూమి పూజ ఏర్పాటు కు అవసరమైన స్థలాన్ని ఆర్డివో వెంకటేశ్వర్. ఆర్ అండ్ బి సర్సింహచారి. స్థానిక తహసీల్దార్ మారుతిరెడ్డి లతో కలిసి పలువురు కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు.

## చికోడ్ గ్రామవైకుంఠ రథానికి చేయూత

ముస్తాబాద్ ప్రభాతవార్త...



చీకోడు గ్రామానికి సంబంధించి ఎవరైనా చనిపోయినప్పుడు వారి అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామ పొలిమెర వరకు తీసుకు వెళ్ళడానికి గ్రామస్తులు ఎదురుకొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గూడ సురేందర్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి,కారెడ్ల గుండమ్మ,ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం 2 లక్షల 50 వేల రూపాయల విలువైన వైకుంఠ రథం తయారీకి విరాళం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ బొమ్మేనా అంజనేయులు మాట్లాడుతూ వైకుంఠ రథం గ్రామ ప్రజలకు ఎంతోగాను ఉపయోగపడుతుందని,గ్రామ ప్రజల తరఫున దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో ఉపసర్పంచ్ అస రంజిత్, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## నెహ్రూనగర్ పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం

సిరిసిల్ల అర్బన్, ప్రభాత వార్త:

నెహ్రూనగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో విద్యార్థుల విద్యా ప్రమాణాలపై సుదీర్ఘంగా చర్చించారు.ముఖ్యంగా విద్యార్థుల ప్రగతి, వారి ప్రదర్శనలు మరియు భాషా, గణిత అంశాలలో విద్యార్థులకు అందించాల్సిన తోడ్పాటుపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఆరో వార్డు కౌన్సిలర్ దూడం రజనిశ్రీనివాస్ ను పాఠశాల బృందం శాలువాతో ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్.ఎం.సి చైర్పర్సన్ అరుకాల లావణ్య, వైస్‌చైర్మన్ బొజ్జ సత్యనారాయణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్ల అర్బన్, ప్రభాత వార్త:

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుల అందజేస్తుందని జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు సంతోష్ తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డులను దరఖాస్తులను మార్చి 31 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఎంపికైన కళాకారులకు నగదు 25 వేలు అందజేయడం జరుగుతుందన్నారు. అర్హత గల చేనేత కళాకారులు దరఖాస్తుల ను సహాయ సంచాలకులు, చేనేత మరియు జౌళి శాఖ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకం

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామంలో యువజన సంఘాల సమావేశాన్ని గ్రామ సర్పంచ్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి జరగాలంటే యువజన సంఘాల పాత్ర కీలకమని తెలిపారు. గ్రామాభివృద్ధికి యువత సహకరించాలని యువత చదువుతోపాటు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.అనంతరం యువజన సంఘాల అభివృద్ధికి గ్రామంలోని సంఘు భవనాలు నిర్మించుకోవడానికి యువజన సంఘాలకు ఒక్కో సంఘానికి రెండు గంటల స్థలం కేటాయించాలని గ్రామపంచాయతీ సర్పంచ్, కార్యదర్శి కి యువకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 7న విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటీ ఎన్నికలు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :

పిడుతుల పట్టణ విశ్వ కర్మ కార్పెంటర్స్ హెల్పర్ సొసైటీ ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని ఎన్నికల అధికారి శ్రీరాముల వేణుగోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ మార్చి 7న ఎన్నికలు నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు . అధ్యక్ష పదవి నామినేషన్ ఫీజు 3000, ప్రధానకార్యదర్శి 2500 , కోశాధికారి 2000 నిర్ణయించడం జరిగిందన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిదిలో గల వడ్రంగి కులస్తులకు ఓటు వేయడానికి అర్హులని తెలిపారు. ఓటు వేయడానికి సభ్యత్వాన్ని నమోదు చేసుకోవాలని అన్నారు. ఈనెల 19 నుండి 23 వరకు సభ్యత్వాలను స్వీకరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 28న 10 గంటల నుండి నామినేషన్ స్వీకరించుకోవడం జరుగుతుందన్నారు. మార్చబడిన నామినేషన్ ఉపసంహరణ, 7న ఎన్నికలు ఒంటిగంట వరకు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సాయంత్రం ఐదు గంటలకు అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఫలితాలను తెలుపడం జరుగుతుందన్నారు. విశ్వకర్మ కార్పెంటర్స్ వెల్ఫేర్ సొసైటి భవనము బి.వై.నగర్ లో ఎన్నికల నిర్వహించడం జరుగుతుందన్నారు.

# కల్లెడలో నిలిచిన ఇందిరమ్మ కల

### ▶అర్హులైన నిరుపేదలకు అందని ఇంటి బిల్లులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలోని ఎస్సీ కాలనీ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కల్లెడ ఎస్సీ కాలనీకి చెందిన గాలిపెల్లి శిరీష అనే మహిళ పేరిట ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ,నేటికీ ప్రభుత్వం నుండి ఒక్క రూపాయి బిల్లు కూడా అందలేదు.తన భర్త చనిపోయిన తర్వాత 13 సంవత్సరాల కుమారుడితో కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ శిధిలావస్థకు చేరిన పాత ఇంట్లోనే ఆమె నివాసం ఉంటున్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బిల్లులు రాక తెచ్చుకున్న అప్పు కట్టలేక ఇబ్బంది ఎదుర్కొంటున్న తమ గోడు వినేవారు లేరని ఆమె కుటుంబ సభ్యులు ఆవేదన చెందుతున్నారు.40 సంవత్సరాల క్రితం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలోనే కాలం వెళ్లదీస్తున్నారు.దశాబ్దాల క్రితం నిర్మించిన ఇళ్లు.పగుళ్లు వారిన గోడలు ఎప్పుడు కూలుతుందో తెలియని పైకప్పులు.ఇదీ ఒక కాలనీలోని మెజారిటీ కుటుంబాల దయనీయ పరిస్థితి. ఉండటానికి వేరే గూడు లేక, కొత్త ఇల్లు కట్టుకునే స్తోమత లేక ఆ శిథిల భవనాల్లోనే బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ప్రస్తుతం ఆ ఇళ్లు ఎప్పుడు కూలిపోతాయో తెలియని ప్రమాదకర స్థితిలో ఉన్నాయి.ఇటీవల విడుదలైన రెండో విడత జాబితాలో కూడా కల్లెడ ఎస్సీ కాలనీకి చెందిన అర్హుల పేర్లు లేకపోవడంతో పేద ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.ప్రభుత్వ అధికారులు ఇళ్ల సమస్యను పట్టించుకోకపోవడం బాధాకరం అని స్థానికులు వాపోతున్నారు ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి, పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల బిల్లులను తక్షణమే విడుదల చేయాలని,అలాగే తదుపరి జాబితాలో నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కల్లెడ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# నూతన పాలక వర్గాన్ని సన్మానించిన ఆలయ కమిటీ సభ్యులు

రాయికల్ ప్రభాతవార్త:



శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా రాయికల్ మున్సిపల్ చైర్మన్ పాలకవర్గం ఎన్నికైన శుభ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వారిని ఘనంగా సన్మానించడం జరిగినది ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్ మాట్లాడుతూ రాయికల్ పట్టణ అభివృద్ధి కొరకు నూతన కార్యవర్గం అహర్నిశలు కృషి చేస్తూ మంచి కార్యక్రమాలకు శ్రీ ఆంజనేయ స్వామి అండ దండలు ఉండాలని కోరుకుంటూ వారిని సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన చైర్మన్ కట్కం రవీందర్ గారు వైస్ చైర్మన్ తురగ సౌజన్య శ్రీధర్ రెడ్డి కౌన్సిలర్లు తోపారపు ప్రశాంతి సురేష్ భూక్య రాకేష్ నాయక్ కూనరపు మానస భూమేష్ వేముల మోనిక రాము ఎలిగేటి లతిక అనిల్ పల్లికొండ గంగాధర్ బత్తిని మహేశ్వరి నాగరాజు మచ్చ గంగా లక్ష్మి శేఖర్ పుర్రె శ్రీధర్ కల్లెడ చిన్నధర్మపురి మరియు ఆలయ కమిటీ సభ్యులు నోముల జ్యోతి రాజేందర్ రాయిళ్ల ప్రభాకర్ కల్లెడ రాజు సందెల గణేష్ నాయకులు బత్తిని చిన్న భూమయ్య బాపురపు నరసయ్య కడకుంట్ల నరేష్ బొమ్మకంటి నవీన్ కాటిపెల్లి రామ్ రెడ్డి దువ్వక రాజరెడ్డి బాపూరపు రాజీవ్ బొద్దుల శివకుమార్ వాసం ప్రసాద్ ఆడెపు రాంప్రసాద్ ఆలయ అర్చకులు సతీష్ శర్మ మరియు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

### ▶జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



సీనియర్ సిటిజెన్ల సంక్షేమానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు ఆ సంఘాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. అనంతరం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రూపొందించిన వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం, పెన్షనర్స్ సర్వీస్ రూల్స్ పుస్తకాలను ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చొరవతో రూ. కోటి రూపాయలతో తారకరామ నగర్ లో ప్రభుత్వ వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేశామని, అలాగే జగిత్యాల పట్టణ బై పాస్ రోడ్ లో డే కేర్ సెంటర్ ఏర్పాటు జరిగిందని, అందులో సీనియర్ సిటిజెన్లకు ఉచితంగా అల్పాహారం, వైద్య సేవలు, వినోద కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.హరి అశోక్ కుమార్ వినతి మేరకు పెన్షనర్ల సమస్యల పరిష్కారంకు ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళు తానన్నారు.. వయో వృద్ధుల, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం పాటు పడుతున్న సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘాల ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ఉపాధ్యక్షులు పి.అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, సంయుక్త కార్యదర్శి ఎం. డి. యాకూబ్, కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివా నందం, జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,నాయకులు కొక్కుల ఆంజనేయులు,నాయిని సంజీవ రావు,సత్యనారాయణ,బాలయ్య, కట్ట గంగాదర్,కరుణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జీవన్ రెడ్డికి దుబ్బ రాజన్న ప్రసాదం అందజేత

సారంగాపూర్ ప్రభాత వార్త :

అస్వస్థకు గురై హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకొని శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇంద్రభవన్ కు వచ్చిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకొని , శ్రీదుబ్బ రాజేశ్వర స్వామి ప్రసాదం సర్పంచ్ పెంబట్ల కొలపాక రాధా రాజు అందజేశారు వారి తొ నాగులూర్ రుసెంద్ర శంకర్ రెడ్డి, లచ్చక్క పేట రమా భాస్కర్ తదితరులు ఉన్నారు.



# జగిత్యాల వార్త

## పెర్కపల్లెలో ద స్పోర్ట్స్ అరీనా బాక్స్ క్రికెట్ ప్రారంభించిన దావ వసంత,సమీండ్ల వాణి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ తిప్పనపేట గ్రామ పంచాయతీ పరిధిలోని పెర్కపల్లె గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ద స్పోర్ట్స్ అరీనా బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా జిల్లా తొలి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత సురేష్,జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ విచ్చేసి,బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, శారీరక దృఢత్వానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలకు సమీపంలోనే ఇలాంటి అత్యాధునిక క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి రావడం హర్షణీయమని వారు హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల సౌకర్యార్థం ఇలాంటి వేదికను ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,స్థానిక నాయకులు అరీనా యాజమాన్య సభ్యులు పాల్గొన్నారు.

## సేవాదల్ కార్యకర్తలకే కో అప్షన్ సభ్యులుగా అవకాశం ఇవ్వాలి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపల్ పై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ సేవాదల్ కార్యకర్తలకు కో అప్షన్ సభ్యులుగా అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి ముకేశ్ కన్నా జిల్లా అధ్యక్షులు నందయ్య కు ఇచ్చిన వినతిపత్రం లో కోరారు. శనివారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య ఇంటికి వెళ్లిన ముకేశ్ కన్నా వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ముకేశ్ కన్నా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కి అనుబంధ విభాగమైన కాంగ్రెస్ సేవాదళ్ కాంగ్రెస్ విజయాలలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో భర్తీ చేయబోవు నామినేటెడ్ పదవులలో, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు అవకాశం కల్పించాలని కోరారు. స్పందించిన నందయ్య , పీసీసీ దృష్టికి, జిల్లా మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మన్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపి కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులలో ప్రాధాన్యత కలిపిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ముకేశ్ ఖన్నా, ద్యావన్ పల్లి. రాజేందర్, నాగ భూషణం, వినోద్, గంగాధర్, ప్రతాప్ తదితరులున్నారు.



# యూరియా వాడకంపై రైతులు అపోహలు వీడాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

మానకొండూర్, ప్రభాతవార్త:

యూరియా వాడకంపై రైతులు అపోహలు వీడి అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం మానకొండూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలానికి చెందిన వివిధ గ్రామాలకు చెందిన 90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యూరియాను అధికంగా వాడితే అధిక దిగుబడి వస్తుందనే అపోహ చాలా మంది రైతుల్లో ఉందన్నారు. వాస్తవానికి ఇది నిజం కాదని, అపోహ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. మోతాదుకు మించి యూరియాను వాడటం వల్ల మొక్కలు బలహీనంగా మారడమే కాకుండా నాణ్యత కూడా తగ్గుతుందన్నారు. అధిక యూరియా వాడటం వల్ల పంటపైననే కాకుండా ప్రజారోగ్యంపైన కూడా తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. యూరియా వాడకంపై రైతులను చైతన్యపర్చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యామ్నాయ సేంద్రీయ ఎరువుల వాడకంపై అవగాహన కల్పించేందుకు వ్యవసాయశాఖ సన్నద్ధం కావాలన్నారు. యూరియా సమస్య జిల్లాకో, నియోజకవర్గానికో పరిమితం కాదని, ఇది దేశవ్యాప్త సమస్యగా మారిందన్నారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు యూరియాకు కృత్రిక కొరత సృష్టిస్తున్నారని, అలాంటి వారిపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అప్లయ్ చేసుకోవడమే తప్ప రిప్లయ్ వచ్చేది కాదని కవ్వంపల్లి ఎద్దేవా చేశారు. పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇంటికి నోచుకోలేని నిరుపేదలు కాంగ్రెస్ పాలనలో




సొంతింట కలను సాకారం చేసుకుంటున్నారన్నారు. మానకొండూర్ మండలం తొలి విడతగా ఇందిరమ్మ ఇంటి పథకం కింద 850 ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటి వరకు 90 శాతం మేరకు నిర్మాణాలు జరిగాయని, రానున్న కొద్ది రోజుల్లో వాటిని పూర్తి చేసి గృహ ప్రవేశాలకు ఇందిరమ్మ ఇళ్లు సిద్ధం కానున్నాయన్నారు. మానకొండూర్ మండలానికి 23వ విడత కింద 90 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు రూ .23,95,500 లక్షల రూపాయలు మంజూరు కాగా, వాటిని ఇప్పుడు చెక్కుల రూపేణా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీవీ వరలక్ష్మి, ఇంచార్జీ తహసీల్దార్ నరేందర్, ఎంపీవో సతీష్ రావు, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఒదెలు యాదవ్, వైస్ చైర్మన్ ఆర్.తిరుమల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సంపత్ గౌడ్, సర్పంచులు ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్ గౌడ్, పార్టీ నాయకులు మడుపు ప్రేమ్ కుమార్, కనకం అశోక్ , కొండ్ర సురేష్, గోపు శ్రీనివాస్ రెడ్డి, తోట శ్రీనివాస్, నాగిశెట్టి రాజయ్య, దూలం దేవేంద్ర, రమాదేవి, ముక్కెర సతీష్, రామకృష్ణ, తిరుపతి, ప్రభాకర్ ,చిరంజీవి, శంకర్, నరేష్, బుర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

**డిఎంహెచ్ఓ వెంకటరమణ**

కరీంనగర్ హెల్త్,ప్రభాతవార్త :



ప్రభుత్వ ఆసుపత్రులలో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకటరమణ అన్నారు. శనివారం డిఎంహెచ్ఓ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రాథమిక,పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, ఎమ్ఎల్ హెచ్పీ లు, నర్సింగ్ ఆఫీసర్లకు గర్భవతుల, బాలింతల, నవజాత శిశువుల సంరక్షణపై శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. స్త్రీ, పిల్లల వైద్య నిపుణులచే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రమాదకర గర్భిణీ కేసుల గుర్తింపు, డెలివరీల నిర్వహణ, ప్రసవానంతర సంరక్షణ, తక్షణ నవజాత శిశువుల సంరక్షణ, పుట్టినప్పటి నుండి మొదటి 28 రోజుల వరకు నవజాత శిశువులకు అందించే సంరక్షణ, రెఫెరల్ ప్రోటోకాల్ లపై వివరణాత్మకంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్త్రీల వైద్య నిపుణులు జిజిహెచ్ డా.నిర్మల, పిల్లల వైద్య నిపుణులు డా.సతీష్, డా.సంధ్య, ఎంహెచ్ఎన్ పిఓ డా.సన జవేరియాలు పాల్గొన్నారు.

## పారమితలో వీడ్కోలు సంబరాలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:



కరీంనగర్ మంకమ్మతోట పారమిత ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. "స్మృతి సౌరభం" పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా. ఇనుగంటి ప్రసాద్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ప్రసాద్ రావు మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లుగా పారమితలో చదువుకున్న విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా, నైతిక



విలువలు, క్రమశిక్షణ, ఆత్మనియంత్రణ వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకున్నారని కొనియాడారు. నేర్చుకున్న విలువలనే ఆయుధాలుగా చేసుకుని సమాజంలో ఒక ప్రత్యేక స్థానాన్ని నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. సుదీర్ఘ కాలం పాటు ఒకే గొడుగు కింద చదువుకున్న విద్యార్థులు తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. తమ ఎదు గుదలకు తోడ్పడిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలుపుతూ విద్యార్థులు కొంత భావోద్వేగానికి లోనయ్యారు. సీనియర్లకు వీడ్కోలు పలుకుతూ తొమ్మిదవ తరగతి విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, వినోద్ రావు, రాకేష్, అనూకర్ రావు, వి.యు.యం. ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత ప్రసాద్, సమన్వయ కర్త శ్రీనాథ్, మాలవిక, సరిత, లావణ్యతో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసమే చట్టాలు

కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:

ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలకు మేరకు పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో శనివారం డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు లింగ, ధనిక, పేద, మత ఏ ఇతర వాటితో సంబంధం లేకుండా అందరికీ సామాజిక న్యాయం అందించేలా చట్టాలు రూపొందించబడ్డాయని, చట్టం ముందు అందరూ సమానులే అని తెలియజేశారు. న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేక నేరారోపణ ఎదుర్కొంటున్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయమును జాతీయ న్యాయ సేవాధికార సంస్థ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం అందిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఎటువంటి చట్టపరమైన సమస్య, సలహా కోసమైనా జాతీయ న్యాయసభ అధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 15100 నిసంప్రదించవలసిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం పోలీస్ కానిస్టేబుల్స్ స్వప్న, అరుణ, కళాశాల వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఫిజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ

చిగురుమామిడి, ప్రభాత వార్త :



ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్ వారి ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. చిగురుమామిడి మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఇందులో ప్రథమ స్థానంలో జి శరణ్య మోడల్ స్కూల్ ముల్కనూర్, రిశ్మిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముల్కనూర్ ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, ఫోరం బాధ్యులు ఓదెలు కుమార్ , కొండల్ రెడ్డి, ముక్తి ప్రసాద్, శ్రీనివాస్ మండలంలోని ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

కరీంనగర్ టౌన్, ప్రభాత వార్త:




సెంట్ ఆల్ఫోన్స్ ఫాదర్ సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్కూల్ స్థాపించిన సంవత్సరం 1989 బ్యాచ్ నుండి 2026 బ్యాచ్ వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం శనివారం నిర్వహించడం జరిగింది. విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో 37 సంవత్సరాల చదువుకున్న విద్యార్థులు పాల్గొని స్కూల్లో గడిచిన పాత జ్ఞాపకాలను అందరితో పంచుకొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం 1993-1994 బ్యాచ్ కు చెందిన 71 మంది విద్యార్థులు 100శాతం ఉత్తీర్ణిత సాధించి స్కూల్ పేరును స్టేట్ ఫస్ట్ ప్లేసులో సాధించామని గర్వంగా చెప్పారు. ఫాదర్ సంతోష్ కుమార్ పూర్వ విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , డాక్టర్ రాజేంద్రప్రసాద్ , పెద్ది మల్లికార్జున్ ,కృష్ణ ప్రసాద్ రాజు ,పూర్ణచందర్, ఈగ సంతోష్ ,ఎస్ ఎస్ అరుణ్ కుమార్,డాక్టర్ అనిల్ కుమార్,సుమన్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ముందుకు రావాలి



**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** చిన్న తరహా పరిశ్రమల స్థాపన చాలా సులభమని, వాటి స్థాపనకు యువత ముందుకు రావాలని వాణినికేతన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ స్టడీస్ డైరెక్టర్, డాక్టర్ దేవరాజు వెంకట రావు అన్నారు. శనివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎంట్రీ ప్యునర్ షిప్ డెవలప్ మెంట్ సెల్, సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ కరీంనగర్ వారు సంయుక్తముగా నిర్వహించిన ఎంట్రీ పీనర్ షిప్ అవేర్నెస్ కార్య క్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు చిన్న తరహా పరిశ్రమల స్థాపనలో మెలకువలను తెలుసుకోవాలని అన్నారు. మన చుట్టూ ఉండే వ్యక్తులు చిన్న తరహా పరిశ్రమలను స్థాపించి ఎంతో అభివృద్ధి చెందారని, వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. వ్యాపార రంగంలో, సేవా రంగంలో, పరిశ్రమల రంగంలో పలు విధములుగా చిన్న తరహా పరిశ్రమలను స్థాపించవచ్చున్నారు. కంప్యూటర్ సేవలు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ తో పాటు ఇతర విషయంలో పరిశ్రమలను ప్రారంభించ వచ్చునని అన్నారు. విద్యార్థులు తమకు ఇష్టం ఉన్న రంగంలో పరిశ్రమను స్థాపించవచ్చన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిశ్రమల స్థాపనకు ఎంతో సహాయ, సహకారాలు అందిస్తున్నారని అన్నారు. యువత ముందుకు వస్తే కేంద్ర ప్రభుత్వం వారు ఆర్థిక సహాయాన్ని పలు రూపాలలో అందిస్తారని అన్నారు. పరిశ్రమల స్థాపనకు శిక్షణ ఇచ్చేందుకు పలు సంస్థలు ఉన్నాయని అన్నారు. స్థాపనకు కావలసిన అన్ని మౌళిక సదుపాయాలను సమకూర్తుందని, చిన్న తరహా పరిశ్రమల స్థాపన వలన నిరుద్యోగము తగ్గి ఉపాధి పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈడిసి కన్వీనర్ డీన్ మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎంవి సతీష్ కుమార్, డిసి కో ఆర్డినేటర్లు, అధ్యాపకులు నవీన్ చారి, కిరణ్, అమర్, కె. రాజేందర్, అనూష, రాధిక, సుభద్ర, చైతన్య, స్రవంతి, కళాశాల ఇన్నోవేషన్ సెల్ కన్వీనర్ రాజేంద్ర ప్రసాద్, కళాశాల రిజిస్ట్రర్ డాక్టర్ వి. రాజేశ్వర రావు, డీన్ అకాడమిక్ డాక్టర్ జి. మల్లయ్య, అధ్యాపకుడు, డాక్టర్ శరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెల్ఫోన్ విద్యార్థులపై ప్రభావం

### కమలాపూర్ విశ్వభారతి పాఠశాలలో అవగాహన కార్యక్రమం..







**కమలాపూర్: ప్రభాత వార్త.** కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వ భారతి పాఠశాలలో శనివారం సెల్ఫోన్ విద్యార్థుల పై ప్రభావం అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుండి బస్టాండ్ వద్దకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని స్థానిక ఎస్సై మధు జెండా ఊపి ప్రారంభించారు. తద్వారా విద్యార్థిని విద్యార్థులు బస్టాండ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద కమలాపూర్ గ్రామ సర్పంచ్ సతీష్, మాట్లాడుతూ, "సెల్ఫోన్ వల్ల విద్యార్థులకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి, కానీ దాని దుర్వినియోగం వల్ల విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి, తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలి" అని అన్నారు. తదుపరి గా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సిఐ పి నవీన్, ఎస్సై దిలీప్, పాల్గొని విద్యార్థులకు సెల్ఫోన్ వల్ల లాభాలు నష్టాలు సైబర్ సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. సిఐ పి నవీన్ మాట్లాడుతూ, "సైబర్ క్రైమ్ నుండి తమను తాము రక్షించుకోవడానికి విద్యార్థులు సెల్ఫోన్ వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యార్థులు సెల్ఫోన్ వినియోగంలో తమ తల్లిదండ్రుల సలహాలను తీసుకోవాలి" అని అన్నారు. సెల్ఫోన్ వల్ల లాభాలు ఉన్నాయి, కానీ దాని దుర్వినియోగం వల్ల విద్యార్థులు తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు" అని అన్నారు. ఈ కార్యక్రమం పై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందించి నారు. ఇట్టి కార్య క్రమంలో, ప్రిన్సిపాల్ మధు, రాజు, ఉపాధ్యాయులు, ప్రవీణ్, శ్రీనివాస్, రూప, మమత, శిరీష, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవార్ల దీవెనలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్...



**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;** గ్రామ దేవతల అనుగ్రహం, దీవెనలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) అమ్మవార్లను వేడుకున్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం లోని భూలక్ష్మి, మహాలక్ష్మి అమ్మవార్లను ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ను వార్డు ప్రజలు, నాయకులు, యువకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో వార్డు కౌన్సిలర్లు పొనగంటి రాము, విష్ణు, బిట్ల తిరుపతి, కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జమ్మికుంట మున్సిపల్ నూతన చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్)ని హమాలీ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. వారి సమస్యలను చైర్మన్ కి వివరించి సమస్యలు పరిష్కరించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి త్వరగా వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం రమేష్ , దిడ్డి రాము, గడ్డం దీక్షిత్ హమాలీ సంఘం అధ్యక్షులు జక్కుల రమేశ్, మల్లేష్, కుమార్, సుభాష్, పోచయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత...

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను జమ్మికుంట పోలీసులు పట్టుకన్నారు. శనివారం పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ చేస్తుండగా జమ్మికుంట పట్టణంలోనీ ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీఎస్ 02 గీదీ 5023, ట్రాలీ టీఎస్ 02 గీదీ 5042 నంబర్ గల ట్రాక్టర్ లో విలాసాగర్ గ్రామానికి చెందిన రాచపల్లి శ్రీకాంత్ అనే వ్యక్తి మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# బేటి బచావ్ బేటి పడావ్ అవగాహన

**నార్కట్పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 21**

మండలం లోని బ్రాహ్మణ వెళ్ళెంల హై స్కూల్, నార్కెట్ పల్లి మండలం లోని జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో బేటీ బచావో బేటీ పడవోకార్యక్రమం నిర్వహించడం జరిగింది. బాల్య వివాహాల పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలో ప్రతిభ చూపించిన బాలికలకు ప్రధమ మరియు ద్వితీయ బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదగా అందించడం జరిగినది. ఈ కార్యక్రమానికి బ్రాహ్మణ వెల్లం ఎంఈఓ నరసింహా. మరియు ఉపాధ్యాయులు నార్కెట్పల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రిన్సిపల్ రాములు. మరియు సూపర్వైజర్ సరిత ఎం స్ కే శ్రీదేవి మేడం అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.




# వలస కార్మికుల పిల్లలను గుర్తించి టీకాలు వేయాలి

### -- డాక్టర్ సజిదా పర్వీన్



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** ఇతర రాష్ట్రాల నుండి వలస వస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించి తప్పకుండా టీకాలు వేయాలని జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సజిదా పర్వీన్ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు హైరిస్క్ ప్రాంతాలను ఆమె సందర్శించారు. ఇటుక బట్టీలు, స్టోన్ క్రషర్స్, గ్రానేట్ పరిశ్రమ, పౌల్ట్రీ ఫార్మ్స్, ఆయిల్ మిల్స్, రైస్ మిల్స్ వంటి పరిశ్రమలలో మధ్యప్రదేశ్, చత్తీస్ఘుడ్, వంటి ఇతర రాష్ట్రాల నుండి కార్మికులు వలస వచ్చి ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకుంటున్న కుటుంబాల్లో 0-16 వయస్సు గల డ్రాప్ అవుట్స్ పిల్లలను గుర్తించి వ్యాధి నిరోధక టీకాలు వేయాలని వైద్య సిబ్బందికి ఆమె సూచించారు.

# సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జమ్మికుంట విద్యార్థికి అవార్డు

**జమ్మికుంట టౌన్, ప్రభాతవార్త;**




జమ్మికుంట మండలంలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. టాలెంట్ టెస్ట్ లో మండలంలోని 12 ఉన్నత పాఠశాలల విద్యార్థులు టెస్టుకు హాజరయ్యారు. ఈ సెన్స్ టాలెంట్ టెస్టులో జమ్మికుంట బాలురు ఉన్నత పాఠశాల విద్యార్థి మిడిదొడ్డి సాయిక్రిష్ణ రెండవ స్థానంలో విజేతగా నిలిచారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థి సాయి కృష్ణను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాదం సురేష్ బాబు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ అంటే మూఢ విశ్వాసాలను తొలగించి ఆధునిక టెక్నాలజీ, సాంకేతిక నైపుణ్యాల వైపు వెళ్లడమే సైన్స్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని విద్యార్థులకు సూచించారు. అనంతరం జమ్మికుంట మండలం ఫిజిక్స్ ఫోరం అధ్యక్షులు ఎం. స్వామి మాట్లాడుతూ అవని నుండి అంతరిక్షం దాకా అంతా సైన్స్ తో ముడిపడి ఉందని, సైన్స్ అంటేనే కృత్యాలు, ప్రయోగాలు, అన్వేషణలు చేయడం అని అన్నారు. సామాజిక రుగ్మతలను రూపుమాపుతూ సైన్స్ సబ్జెక్టులో విద్యార్థులందరూ రాణించాలని కోరారు. సైంటిస్టుల జీవిత గాథలను పఠిస్తూ వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండలం ఫిజిక్స్ ఫోరం టీచర్లు సంతోష్ కుమార్, యం. స్రవంతి సూచించారు. సాయిక్రిష్ణ ను జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# రాఘవపూర్ ఇటుక బట్టీలో జిల్లా సివిల్ జడ్జి ఆకస్మిక తనిఖీ

## యాజమాన్యంపై ఆగ్రహం

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లి మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో ఉన్న వి ఎస్ ఆర్ ఇటుక బట్టీని జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వలస కార్మికులకు కల్పిస్తున్న సౌకర్యాలపై, అక్కడ నెలకొన్న పరిస్థితులను స్వయంగా పరిశీలించారు. కార్మికులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న కూలీ, పని గంటలు, తాగునీరు, విద్యుత్, నివాస ఏర్పాట్లపై ఆరా తీశారు. తనిఖీలో భాగంగా కార్మికుల నివాస ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటం, గదుల్లో సరైన వెంటిలేషన్ లేకపోవడంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా మహిళలకు, పురుషులకు ఒకే చోట బాత్‌రూమ్‌లు ఉండటం, వలస కూలీల పిల్లల కోసం ఏర్పాటు చేసిన పాఠశాల నిర్వహణలో ఉపాధ్యాయుల కొరత ఉండటంపై యాజమాన్యాన్ని తీవ్రంగా మందలించారు. వారం రోజుల్లోగా కార్మికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, లేనిపక్షంలో చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్మికుల సంక్షేమం పట్ల నిరక్ష్యంల్ల వహిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జడ్జి దుర్గం గణేశ్**

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని గట్టేపల్లి గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో పలు గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. రాజీ మార్గంలో ఇరు వర్గాల కేసులను లోక్ అదాలత్ లలో పరిష్కరించు కోవచ్చిని తెలిపారు.. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మేకల తిరుపతి రెడ్డి, కోడం అజయ్, సర్పంచ్ దేవేందర్, ఉప సర్పంచ్ గుర్రం రేణుక, గ్రామ కార్యదర్శి మీనా, వార్డు సభ్యులు లక్ష్మణ్, సంతోష్, రమేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తేలుకుంట దాహార్తికి చెక్

**నీటి కష్టాలు గట్టెక్కించేలా సర్పంచ్ మాస్టర్ ప్లాన్**



**యుద్ధ ప్రాతిపదికన బోరింగ్ల మరమ్మతులు**

**ప్రజల దాహం తీర్చడమే లక్ష్యం సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్**

జూలపల్లి,ప్రభాతవార్త:

రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తేలుకుంట గ్రామ పంచాయతీ పరిధిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా సర్పంచ్ నాంపల్లి సంపత్ కుమార్ ప్రత్యేక శ్రద్ధతో ముందస్తు చర్యలు చేపట్టారు. ఎండలు ముదిరిన తర్వాత స్పందించడం కంటే, ముందుగానే నీటి వనరులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో గురువారం ఆయన తన బృందంతో కలిసి గ్రామమంతా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో మొరా యించిన, పాడైపోయిన బోరింగ్లను గుర్తించి వాటికి యుద్ధప్రతిపాదికన మరమ్మతు పనులను ప్రారంభించారు. పనులు నాణ్యంగా సాగాలని, ఎక్కడా జాప్యం జరగకుండా ప్రజలకు వేసవిలో నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అక్కడికక్కడే అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సర్పంచ్ స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి పనులను పర్యవేక్షించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల కష్టాలను గుర్తించి, సమస్య రాకముందే పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న సర్పంచ్ సంపత్ కుమార్, గ్రామ పాలక వర్గాన్ని స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజల ప్రాథమిక అవసరాల కోసం తాము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే తమ అం తిమ ధ్యేయమని ఈ సందర్భంగా సర్పంచ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు చేరవేయడంతో పాటు, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో రాజీ పడకుండా పనిచేస్తామని ఆయన తెలిపారు.

# లక్ష్మీనగర్-కళ్యాణ్‌నగర్‌లో ఫుట్‌పాత్ పనులకు శ్రీకారం

**టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో**

**రూ.20 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం**

గోదావరిఖని ,ప్రభాతవార్త;

టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధులతో వ్యాపార కూడలి లక్ష్మీ మ్నగర్, కళ్యాణ్‌నగర్ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సుమారు రూ.20 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఫుట్‌పాత్ పనులకు రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి భూమిపూజ చేసి శ్రీకారం చుట్టారు. కళ్యాణ్‌నగర్ కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వ్యాపార కేంద్రాల్లో పాదచారులకు సౌకర్యం కల్పించేందుకు ఫుట్‌పాత్ నిర్మాణం అవసరమని తెలిపారు. అభివృద్ధి పనులు నాణ్యతతో,



నిర్దిష్ట గడువులో పూర్తి చేయా లని అధికారులను ఆదేశిం చారు. నగర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.వి. రామన్, కార్పొరేటర్లు గట్ల రమేష్, చిదురాల నాగరాజు, ముస్తాఫా, ధూళికట్ట సతీష్, నాయకులు కజాంపురం రాజేందర్, గడ్డం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోకండి

**-ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విద్యను వ్యాపారంగా మార్చి, ఫీజుల పేరుతో విద్యార్థుల హాల్ టికెట్లు ఆపడం అన్యాయమని ఏబీవీపీ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ తీవ్రంగా ఖండించారు. ఈ నెల 25 నుండి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు సిద్ధమవుతుంటే, ఫీజుల బకాయిలు, అదనపు ఫీజుల వసూలు కోసం వందలాది మంది విద్యార్థుల హాల్ టికెట్లను యాజమాన్యాలు నిలిపివేయడం విద్యార్థుల హక్కులకు భంగం కలిగించడమేనని ఆయన అన్నారు. ఇంటర్ బోర్డు ఇప్పటికే హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచినప్పటికీ, కొన్ని కళాశాలలు వాటిని విద్యార్థులకు అందజేయకుండా బ్లాక్‌మెయిల్ చేస్తున్నాయని, దీనివల్ల సుమారు 300 మందికి పైగా విద్యార్థులు పరీక్షలకు దూరం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు ఇంటర్ బోర్డు తక్షణమే స్పందించి, ఇలాంటి కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వాటి గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఏడాది కష్టాన్ని వృధా చేయకుండా తక్షణమే హాల్ టికెట్లు జారీ చేయాలని, లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు, ఆందోళనలు చేపడతామని బండి రాజశేఖర్ హెచ్చరించారు.

## నిరుద్యోగ యువత టాస్క్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి రీజినల్ టాస్క్ సెంటర్ ద్వారా నిరుద్యోగ యువతకు అందించే ఉచిత శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఆర్టీసీ బస్ డిపో కార్యాలయ ప్రాంగణంలోని టాస్క్ సెంటర్లో జావా వెబ్ డెవలప్‌మెంట్, పైథాన్, సి, సి++, హెచ్‌టిఎంఎల్, సి ఎస్ ఎస్, జావాస్క్రిప్ట్ వంటి సాంకేతిక కోర్సులతో పాటు టాలీ విత్ జీఎస్‌టీ, మెడికల్ కోడింగ్, బిల్లింగ్, ఆప్టిట్యూడ్, రీజనింగ్ మరియు సాఫ్ట్ స్కిల్స్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. డిగ్రీ పూర్తి చేసిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి ప్రముఖ కంపెనీల్లో మంచి జీతాలతో ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఫిబ్రవరి 28వ తేదీలోపు టాస్క్ సెంటర్లో పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాల కోసం 90595 06807 నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ సూచించారు.

## పేద ఆడబిడ్డ పెళ్లికి అండగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ధ్యేయంగా ఏగోలపు కుమార్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్ తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తోంది. పెద్దపల్లి మండలం పెద్దబొంకూర్ గ్రామానికి చెందిన వేలిచాల నిర్మల కీ.శే. గట్టయ్య గౌడ్ దంపతుల కుమార్తె ఐశ్వర్య వివాహానికి ట్రస్ట్ తన వంతు సాయం అందించింది. ట్రస్ట్ అధ్యక్షులు ఏగోలపు సదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పెళ్లి కుమార్తెకు బియ్యం, పెళ్లి చీరను అందజేశారు. ఈ సందర్భంగా సదయ్య గౌడ్ మాట్లాడుతూ.. గత 21 సంవత్సరాలుగా పెద్దపల్లి నియోజకవర్గంలోని నిరుపేద కుటుంబాలకు పలు సేవా కార్యక్రమాల ద్వారా అండగా ఉంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మిట్టపల్లి వెంకటేష్, వార్డు మెంబర్ కోట రాజేశం గౌడ్, కొత్తూరి రాజయ్య గౌడ్, బొంగొని రాజు గౌడ్, కొత్తూరి కనకయ్య గౌడ్, మెట్టు లచ్చయ్య, తోటపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకును సందర్శించిన విద్యార్థులు

చొప్పదండి, ప్రభాతవార్త:



పట్టణంలోని హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలురఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థులు ఇంచార్జ్ హెచ్ఎం జలీల్,సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ముల్కల కుమార్,గోరంటాల పుష్పలత ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటనలో భాగంగా పట్టణంలోనితెలంగాణ గ్రామీణ బ్యాంకు ను సందర్శించారు.బ్యాంకు మేనేజర్ ఎం.అనిల్ అకౌంట్స్ రకాలులాభాలు,డిపాజిట్స్ రకాలులభించే వడ్డీ,లోన్స్ రకాలువాటిపై చెల్లించే ఇంట్రెస్ట్ లపై అవగాహన కల్పించారు. అపరిచితులకు ఓటీపీ,వ్యక్తిగత బ్యాంకు సమాచారాన్ని తెలపకూడదన్నారు.ప్రాసెసింగ్ ఆఫీసర్ రమణారెడ్డి క్రెడిట్ ఓచర్,డెబిట్ ఓచర్,లోన్ వోచర్, ఆర్టిజిఎస్, నేఫ్ట్ వంటి పలు ప్రొఫార్మాలు నింపే విధానం వివరించారు.చెక్ బుక్, ఏటీఎం వాడటం వల్ల కలిగే సౌలభ్యాన్ని తెలిపారు.సోషల్ ఉపాధ్యాయులు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలపై ప్రత్యక్ష అనుభవాలను కల్పించేందుకై, విద్యార్థులు ఆన్లైన్ మోసాలకు గురికాకుండా నివారించేందుకై అవగాహన నిమిత్తం విద్యార్థులతో బ్యాంకును సందర్శించామన్నారు.క్షేత్ర పర్యటనలతో విద్యార్థుల్లో పరిశీలన,పరిశోధన, ప్రయోగాత్మక,వివరణాత్మక శైలి పెంపొందుతుందన్నారు.

## పదవి విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

మల్యాల/ ప్రభాత వార్త



మల్యాల మండలం, కొండగట్టు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నల్ల శాంత పదవి విరమణ సందర్భంగా శనివారం ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గిద్ద శంకర్ ముఖ్య అతిథులుగా హాజరై, పదవి విరమణ పొందుతున్న శాంత సేవలను కొనియాడారు, విద్యా రంగంలో కృషి, విద్యార్థులను ఉత్తమ బోధనలు అందించి, క్రమశిక్షణ ,నైతిక విలువలు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కోసం ఎంతగానో కృషి చేశారని వారు పేర్కొన్నారు, పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు తల్లిదండ్రులు పలువురు ఆమెను ఘనంగా సన్మానించారు,

## వార్డు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ కు సన్మానం

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త,:

ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో నూతనంగా 16 వ వార్డు నుండి గెలుపొందిన దుమాల రాజ్ కుమార్ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దుమాల రాజ్ శాలువాతో సత్కరించి సన్మానించారు.



## రోడ్డుపై పడిపోయిన డబ్బులు

### పోగొట్టుకున్న వారు సంప్రదించండి

రామడుగు, ప్రభాతవార్త

రామడుగు మండల కేంద్రంలో శనివారం బస్టాండ్ లో ప్రధాన రహదారిపై 50 వేల రూపాయలు గుర్తుతెలియని వ్యక్తుల నుండి ప్రధాన రోడ్డుపై పడిపోయాయి.. దీంతో ఆ సమయంలో రామడుగు మండల కేంద్రానికి చెందిన నమిలకొండ ప్రభాకర్ నాగి సాగర్ ఎడవెల్లి సాగర్ అనే యువకులు పోగొట్టుకున్న డబ్బులను చూశారు. అనంతరం దొరికిన 50 వేల రూపాయల విషయం పోగొట్టకున్నవారు సంప్రదించండి అంటూ రామడుగు మండల కేంద్రానికి చెందిన వాట్సప్ గ్రూపులలో సమాచారాన్ని చేరదీశారు. కానీ రాత్రి ఎవరు కూడా స్పందించలేదు. పోగొట్టుకున్న బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్లో గాని రామడుగు బస్టాండ్ లో ఉన్న కిరాణం లో బొడ్ల శ్రీధర్ ను సంప్రదించాలని తెలిపారు.

## స్పోర్ట్స్ సెంటర్లను యువత వినియోగించుకోవాలి

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త



స్పోర్ట్స్ సెంటర్లను యువత వినియోగించుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని భాగ్యరాజ్ ఫంక్షన్ హాల్ ఎదురుగా "ది స్పోర్ట్స్ ఎరీనా క్రికెట్ బాక్స్" ను మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సమిల్ల వాణీ శ్రీనివాస్ లు ప్రారంభించగా గ్రాండ్ షటిల్ బాక్స్ ను మాజీ జెడ్పి చైర్మన్ దావ వసంత సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక శారీరక ఆరోగ్యం పెంపొందుతుందని,యువత తమకు అందుబాటులో ఉన్న స్పోర్ట్స్ కేంద్రాలను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ పెద్దూరు స్వతంత్ర మహేష్ స్పోర్ట్స్ సెంటర్ నిర్వాహకులు దొండపాటి జనార్ధన్ సరళ తో పాటు తెలంగాణ రాష్ట్ర బీసీ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీ ్మనారాయణ, అనుమల్ల రమేష్, మాజీ కౌన్సిలర్ గాజుల నగేష్, బండి సత్యం, అత్తినేని రాజేంద్రప్రసాద్ ,వేముల సురేందర్, బ్రాహ్మణపల్లి రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ హన్మాజీపేట గ్రామానికి చెందిన బొడ్డు మోనిక సురేష్ లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని శనివారం రోజున గృహప్రవేశం సందర్భంగా దంపతుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బొడ్డు దామోదర్, అంజా గౌడ్,నక్కహరీష్,శేఖర్,మాజీ ఏఎంసి డైరెక్టర్ తిరుపతి గౌడ్ ఆది రెడ్డి సల్ల శేఖర్ గౌడ్ మాజీ సర్పంచ్ సత్తయ్య పురుషోత్తం సత్తవ్వ రాము చిరుత మహేశ్,మంచాల మల్లేశం,బొడ్డు రత్నాకర్,పొన్నాల మధుసూదన్,రంజిత్,తదితరులు పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇల్లు ఓపెనింగ్

### సీఎం ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

### ఆనందంలో ఇందిరమ్మ లబ్ధిదారుడు

మల్యాల/ప్రభాతవార్త



ఏండ్లు గడిచినా తమకు సొంత ఇల్లు కూడా లేదని ఎంతో బాధపడ్డ తరుణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఎమ్మెల్యే సత్యం తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి, గృహప్రవేశం చేయడం ఎంతో సంబరంగా ఉందని మల్యాల మండలం నూకపల్లి గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు శంకరమ్మ నరసయ్య ఆనందం వ్యక్తం చేశారు, శనివారం లబ్ధిదారులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని మల్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు, తమకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకున్నందుకు ఈ సందర్భంగా లబ్ధిదారులైన చెవులమద్ది శంకరమ్మ నరసయ్య దంపతులు కృతజ్ఞతలు తెలిపారు, కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జలంధర్ ,సర్పంచులు ఆదిరెడ్డి, హనుమంతు, సత్తయ్య సంధ్య, ఇట్టిరెడ్డి శ్వేత అంజిరెడ్డి కాంగ్రెస్ నాయకుడు మ్యాక లక్ష్మణ్, బండి రవి గౌడ్, సతీష్ రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

## నేడు మల్యాల లో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం తక్కల్లపల్లి 11 కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయంగా ఉంటున్న చెట్ల కొమ్మలను తొలగించడం పనులు చేపడుతున్నందున ఈనెల 22 ఆదివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందని మల్యాల విద్యుత్ ఏ ఈ దయానంద్ ఒక ప్రకటనలో తెలిపారు, దీనివలన మల్యాల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని మల్యాల వ్యవసాయ బావులకు, వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు,

## గీత కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

చొప్పదండి, ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణానికి చెందిన గీత కార్మికుడు పోతిగంటి ఎల్లయ్య ఇటీవల తాటి చెట్టు పై నుండి కింద పడి తీవ్ర గాయాలై కరీంనగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. గౌడ యువజన సంఘం సభ్యులు వారిని పరామర్శించి 5000 రూపాయిలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బొడిగే గంగరాజు, బత్తిని ప్రశాంత్, పూదరి మధు, బోడిగే సాయికృష్ణ , బోడిగే శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# గ్రామానికి పెరుగుతున్న కోతుల బెడద

**-గుంపులు గుంపులుగా సంచరించడంతో ఇబ్బందుల్లో ప్రజలు**
**-తలుపులు తెరిచి ఉంటే చాలు తిను బండారాలు మాయం**
**-కోతుల బెడద తగ్గించాలని వినతి**

రుద్రంగి ప్రభాత వార్త :



అడవిలో ఉండాల్సిన కోతులు గ్రామాల్లో స్వైరవిహారం చేస్తున్నాయి. రోజు రోజుకు కోతుల బెడద అధికమవడంతో ప్రజలు బెంబేలెత్తున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో కోతులు ఇంట్లోకి చొరబడి కూరగాయాలు, పప్పు దినుషులు, తినుబండారాలు ఎత్తుకొని పోతున్నాయి. దీంతో గ్రామస్థులు తలుపులు తీసి ఉంచడానికి జంకుతున్నారు. గతంలో ఇదే పరిస్థితి ఉండడంతో కోతులు పట్టే వారికి రూ. 4 లక్షలు ఇచ్చి గ్రామంలో ఖాళీ చేసి దూరాన ఫారెస్టులో వదిలేయడంతో రెండు సంవత్సరాలు గ్రామానికి కోతుల బెడద తగ్గింది. ఇపుడు పరిస్థితి మొదటికి వచ్చింది. ఇంతకు ముందుకన్న ఇపుడు కోతులు అధికమయ్యాయి. పెంకుటిండ్లపై పెంకులు ఊడపీకి పడెస్తున్నాయి. దీంతో వర్షకాలం ఇళ్ళంతా ఉరుస్తుండంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొందరు కోతుల బెడద తట్టుకోలేక అప్పో, సప్పో తెచ్చి పెంకుటిల్లు తీసేసి స్లాబ్ వేసుకునే పరిస్థితి ఏర్పడింది. పంటలు సైతం నష్టం చేయడంతోకొందరు రైతులు భయపడి కొన్ని పంటలు వేయడం మానేసారు. కోతుల బెడద నివారించడానికి అడవుల్లో పండ్ల మొక్కలు నాటినట్లైతే జనవాసంలోకి రాకుండా అరికట్టవచ్చని పలువురు అంటున్నారు.

### అటవి గ్రామాల్లోనే అధికం

సాధారణంగా కోతులు అడవిలో లభిస్తున్న పండ్లు, దుంపలు తింటూ అక్కడే సంచరిస్తు ఉంటాయి. అయితే అడవి విస్తీర్ణం తగ్గడం, పండ్ల చెట్లు మాయమై పోవడంతో ఆకలి తీర్చుకోవడం కోసం అటవి గ్రామాల్లోకి చొరబడి గుంపులు గుంపులుగా రోడ్లపైకి, ఇండ్లలోకి వస్తుండంతో ప్రజలు ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు.

### ఇంట్లో చొరబడి వస్తువులు చిందర వందర చేస్తున్నయి

**-మెట్టు ముత్తవ్వ, రుద్రంగి**



కోతులు ఇళ్లలోకి చొరబడి వస్తువులను చిందర వందర చేస్తున్నాయి. ఆహార పదార్థాలు, కూరగాయలను ఎత్తుకెళ్త న్నాయి. కూరగాయలు, ఇతర పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వీటిని తరిమేందుకు ప్రయత్నిస్తే అవి తిరిగి దాడులకు దిగబడు తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే వాటి నియంత్రణ చర్యలు చేపట్టాలి.

### జనరల్ బాడీ మీటింగ్ లో చర్చించి నిర్ణయం తీసుకుంటాం

**-గండి నారాయణ, సర్పంచ్, రుద్రంగి**



కోతుల బెడద ఎక్కువగానే ఉంది, అలాగే వీధి కుక్కలు సైతం ఎక్కువగా ఉన్నాయి, ఇపుడైతే వీధి కుక్కలు పట్టించేందుకు నిర్ణయం తీసు కున్నాం. కోతులు గతంలో పట్టిస్తే డబ్బు చాలా ఖర్చు అయింది, అయిన మొత్తం ఖాళీ అవలేదు, ఆ మొత్తం ఖర్చు కుల సంఘాలే భరించు కున్నాయి. గ్రామపంచాయితీ నుండి ఎటువంటి డబ్బులు ఇవ్వలేదు, కోతుల నియంత్రణ కోసం గ్రామసభ జరిగినపుడు వాటి గురించి మాట్లాడి ఓ నిర్ణయం తీసుకుంటాం.

వేములవాడ వార్త

## ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతనే మానాల-మరిమడ్ల రోడ్డు పనులు

**-మండల అధ్యక్షుడు తూమ్ జలపతి**

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలం ఉమ్మడి మానాల నుండి మరిమడ్ల వరకు ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నే బీటీ రోడ్డు పనులు ఊపందుకున్నాయి అని రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమ్ జలపతి అన్నారు. శనివారం మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అట్టి రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా రోడ్డు పనులు చేయక వదిలి వేసిన బిఆర్ఎస్ పార్టీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత రోడ్డు పనులు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఇట్టి రోడ్డు పని కి నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేస్తున్న వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి లకు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ ఇస్లావత్ కిషన్, భూక్య జవహర్ లాల్ నాయక్, గుగులోతు గంగాధర్, మాజీ ఎంపీటీసీ గుగులోతు రాజు, నాయకులు జక్కుల మోహన్ తదితరులు

## ఘనంగా మాతృభాష దినోత్సవ వేడుకలు

చందుర్తి ప్రభాతవార్త:



చందుర్తి మండలం అశి రెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం "అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం" నిర్వహించారు. ఈ సందర్భంగా భాషకు సంబంధించిన బోధన అభ్యసన సామాగ్రినీ ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు రజిత మాట్లాడుతూ... పిల్లలు ఎక్కువగా అమ్మతోనే మాట్లాడుతరన్నారు. అందుకే మొదటగా నేర్చుకునే భాషను మాతృభాష అంటారన్నారు, తెలుగు మన మాతృభాష. భాషా ద్వారానే ఒకరికొకరు తమ భావాలను వ్యక్తం చేసుకునే అవకాశం ఉంటుందని, తెలుగును నిరక్ష్యంl చేయకుండా చదవడం, రాయడం మాట్లాడడం నేర్చుకోవాలన్నారు. ఇతర భాషలు సులువుగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంపతి రమేష్, అర్చిత, తిరుమల మరి విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల పరామర్శ

మల్హర్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో గల పాత రుద్రారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన జాడి తిరుపతి( వెంకటేష్) కుటుంబాన్ని రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితేల రాజయ్య మరియు రుద్రారం గ్రామ సర్పంచ్ చంద్రగిరి సంపత్ ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మృతుని కుటుంబానికి 50కిలోల బియ్యం, 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు జాడి అనసూయ సమ్మయ్య, జాడి రాజశేఖర్, జాడీ చిన్న రాజయ్య, మంతెన సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన పుల్కం రాజు, నరాల శేఖర్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ మున్సిపల్ చైర్మన్‌గా పుల్కం రాజు, వైస్ చైర్మన్‌గా నరాల శేఖర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌కు వేద పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. చైర్మన్, వైస్ చైర్మన్‌ల అభిమానులు మున్సిపల్ కార్యాలయం ముందు టపాసులు పేల్చి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఆశీర్వదించి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. వైస్ చైర్మన్ శేఖర్ మాట్లాడుతూ ఈ పదవీ ఇచ్చిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామన్నారు. ఎమ్మెల్యే అండదండలతో నిధులను తీసుకొచ్చి సమస్యలు లేకుండా చేస్తామన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లను మున్సిపల్ అధికారులు, సిబ్బంది, చైర్మన్, వైస్ చైర్మన్‌ల కుటుంబ సభ్యులు, మిత్రులు శాలువాలు, పూలదండలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సెలర్లు, పట్టణ ప్రముఖులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

మహాదేవపూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ కీలక సమాచారం అందించింది. సబ్ స్టేషన్లలో అత్యవసర మరమ్మత్తులు చేపట్టనున్న కారణంగా నేడు ఆదివారం మధ్యాహ్నం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్లు తెలిపారు .ముఖ్యంగా మహాదేవపూర్, సూరారం మరియు పెద్దంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో మధ్యాహ్నం 3:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ భూమిలో గుడి నిర్మాణం నిలిపివేయాలి

ప్రభాతవార్త కోనరావుపేట:



కోనరావుపేట మండలం గోవిందరావుపేట గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వం గ్రామపంచాయతీ అవసరాల కోసం కేటాయించిన రెండు ఎకరాల భూమిలో అనధికార నిర్మాణాలు జరుగుతున్నాయని లచ్చపేట తండా ప్రజలు ఆరోపించారు. ఆ స్థలంలో ఇప్పటికే జీపీ భవనం నిర్మించగా, మహిళా సంఘ భవనం పనులు కొనసాగుతున్నాయి. భవిష్యత్తులో పాఠ శాల, ఆరోగ్య కేంద్రం వంటి ప్రభుత్వ భవనాలు నిర్మించాలని గ్రామస్తుల అభిలాష. అయితే అదే భూమిలో కొందరు గుడి నిర్మాణం చేపట్టడంతో ఆందోళన వ్యక్తమైంది. ప్రభుత్వ అవసరాల కోసం కేటాయించిన స్థలంలో ప్రైవేట్ లేదా మతపరమైన నిర్మాణాలు నిలిపివేయాలని కోరుతూ వేములవాడ ఆర్డీఓకు లచ్చపేట తండా ప్రజలు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ భూమిని రక్షి ంచాలని వారు విజ్ఞప్తి చేశారు.

## అధైర్య పడొద్దు అన్ని విధాల అండగా ఉంటాం

మల్హర్ రావు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త

మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధిలో గల కిషన్ రావు పల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జోడు వెంకటస్వామి కుమార్తె జోడు అక్షిత దశదినకర్మ శనివారం జరగగా వారి కుటుంబాన్ని పెద్ద తుండ్ల గ్రామ సర్పంచ్ బండారి నర్సింగం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిన్న వయసులో అక్షిత మృతి చాలా బాధాకరమన్నారు. అధైర్య పడవద్దు ఆదుకుంటామని ధైర్యం చెప్పి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బియ్యాని రాజమౌళి, జంబోజు సంధ్యారాణి రవీందర్, తాటికొండ కేశవ చారి, బియ్యాని శ్రీవాణి కుమార్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పీ.ఎం.శ్రీ ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**-ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు**

**-ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్**

బీర్‌పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని పీ.ఎం. శ్రీ.ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్. ఎల్.హెచ్.ఎం ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. మీటింగ్ లో భాగంగా విద్యార్థుల ద్వారా తల్లిదండ్రులకు సమావేశ ఆహ్వానం కార్డులను పంపించడం జరిగిందని సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులను ప్రతి రోజు బడికి పంపి హాజరు శాతం పెంచాలని సూచించారు, ఎఫ్ ఎల్ ఎన్, మరియు ఎఫ్ ఎల్ ఎస్ గూర్చి అవగాహన చేశారు, విద్యార్థులకు పాఠాలు సులభంగా అర్థం కావడానికి లో కాస్ట్ నో కాస్ట్ ద్వారా టిఎల్ఎం ద్వారా నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు, మన పాఠశాల ఆవరణలో సేంద్రియ ఎరువుల ద్వారా ఏర్పాటు చేసి అందులో నుండి వచ్చిన వివిధ రకాల కూరగాయలను, ఆకుకూరలను విద్యార్థుల మధ్యాహ్న భోజనమునకు ఇవ్వడం జరుగుతుంది



తద్వారా విద్యార్థులు చురుకు ఆరోగ్యంగా ఉంటున్నారు అని తెలిపారు. పాఠశాలకు విద్యార్థుల హాజరు 100 శాతం పెంచడం కోసం మరియు విద్యార్థులలో సృజనాత్మకత నైపుణ్యాలను పెంపొందించడం కోసం ప్రతిభావంతులైన విద్యార్థులకు బహుమతులను ఇచ్చి ప్రోత్సహించి అభినందించారు. ఇందులో ప్రీ ప్రైమరీ నుండి 5 తరగతి విద్యార్థులకు వరకు తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ ,తృతీయ బహుమతులను ఇవ్వడం జరిగిందని ,అలాగే హాజరు శాతంలో ప్రతిమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అన్ని తరగతుల విద్యార్థులకు బహుమతులను జరిగిందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. అనంతర విద్యార్థులకు బ్యాడ్జీలను అందజేసినరు.తల్లిదండ్రుల సమావేశంలో 50 మంది విద్యార్థుల తల్లిదండ్రుల వరకు పాల్గొన్నాట్టు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కొరకు తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలని పాఠశాలకు అభివృద్ధి కొరకు సహాయం చేసిన దాతలు ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ కృతజ్ఞతలు తెలిపారుఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ సముద్రాల శ్రీలత, జడ్.పి.హెచ్.ఎస్ బీర్పూర్ కాంప్లెక్స్ ప్రజల ఉపాధ్యాయులు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ,ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి ,భోగ నాగరాణి, బాణావత్ స్వరూప ,బి .లలిత జి.మోనిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మంథని మున్సిపల్ అభివృద్ధికి సహకరించండి

**-కలెక్టర్‌ను కోరిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్**

మంథని ప్రభాతవార్త;



మంథని మున్సిపల్ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ ను మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి కోరారు. శనివారం పెద్దపల్లి కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిశారు. జిల్లా కలెక్టర్ వారికి అభినందనలు తెలిపారు. మంథని మున్సిపాలిటీ అభివృద్ధికై పాలకవర్గానికి సహకరించాలని ఈ సందర్భంగా చైర్మన్ ,వైస్ చైర్మన్ ఆయనను కోరారు. పలు అభివృద్ధి పనుల గురించి చర్చించారు.

## మరణంలోనూ ఇద్దరు అందులకు వెలుగులు

**-నేత్ర దాత కుటుంబ సభ్యుల నిర్ణయం హర్షనీయం**

**-మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి**

రామగిరి ప్రభాతవార్త:



రామగిరి మండలంకల్వచర్ల గ్రామానికి చెందిన మల్యాల రాధమ్మ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు రాధమ్మ నేత్రాలను దానం చేసి మరో ఇద్దరి అందులకు వెలుగు నిచ్చారని, వారి నిర్ణయం హర్షనీయమని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి అన్నారు. శనివారం లయన్స్ క్లబ్ సెంటనరి కాలనీ ఆధ్వర్యంలో సదాశయ ఫౌండేషన్ సహకారంతో ల్యాబ్ టెక్నీషియన్ ప్రదీప్, రాధమ్మ నేత్రాలను,సేకరించారు.మల్యాల రాధమ్మ కుమారులు శ్రీనివాస్, గణపతి, రాంశంకర్, కృష్ణమూర్తి మరియు కుటుంబ సభ్యులు తీసుకున్న గొప్ప నిర్ణయాన్ని అందరూ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ‘నేత్రదానం అంటే ఒకరి జీవితంలో వెలుగు నింపడం. మనం లేకపోయినా మన కళ్ల ద్వారా ఇంకొకరు ప్రపంచాన్ని చూడగలుగుతారనీ ,ప్రతి కుటుంబం ఈ విషయం గురించి ముందుగానే ఆలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఒర్రె సదయ్య, మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, బూరుగు భూమయ్య, కుమారస్వామి హాజరై మృతురాలు రాధమ్మకు నివాళులు అర్పించారు.

## కుక్కల దాడులు..

మృత్యువాత పడ్డ దూడలు

మరిమడ్లలో రెండు దూడలు మృతి

వరుస దాడులతో బెంబేలెత్తుతున్న ప్రజలు

రక్షణ చర్యలు తీసుకోవాలని వేడుకోలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:





పిచ్చి కుక్కల దాడిలో రెండు దూడలు మృతిచెందిన ఘటన కోనరావుపేట మండలంలోని మరిమడ్ల గ్రామంలో చోటుచేసుకుంది. గత వారం రోజుల నుండి వీధి కుక్కలు పురవీధుల గుండా గుంపులుగా తిరుగుతూ ప్రజలను బెంబెలేత్తిస్తున్నాయి. శనివారం గ్రామంలో బద్దం ఎల్లారెడ్డి, తిరుపతి రెడ్డి అనే రైతులకు చెందిన దూడలపై మూకుమ్మడిగా దాడికి పాల్పడ్డాయి. దీంతో రెండు దూడలకు తీవ్రగాయాలు కాగా అక్కడిక్కడే మృతిచెందాయి. సుమారు రూ.25వేల వరకు నష్టపోయినట్లు బాధిత రైతులు తెలిపారు. అలాగే గ్రామంలో మనుషులతో పాటు పశువులపై వరుస దాడులు చేయడంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోల స్వాతి పేర్కొన్నారు.

## పరిహారం ఇవ్వకుండా భూములు ఇచ్చేది లేదు

**-లక్కారంలో కొనసాగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితుల నిరసన**

ముత్తారం, ప్రభాతవార్త:



నష్టపరిహారం ఇవ్వకుండా భూములు ఇచ్చే ప్రసక్తే లేదని గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్వాసితులు తెగేసి చెప్పారు. ముత్తారం మండలం లక్కారం గ్రామంలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూ నిర్వాసితుల ధర్నా శనివారం కొనసాగింది. తమకు రావాల్సిన న్యాయమైన నష్టపరిహారం పూర్తిస్థాయిలో చెల్లించే వరకు భూములను అప్పగించే ప్రసక్తే లేదని నిర్వాసితులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. సంబంధిత ప్రభుత్వ అధికారులు, ఎన్.హెచ్ నిర్వాహకులు కేవలం తూతూ మంత్రంగా సర్వేలు చేస్తూ మమ్మల్ని నమ్మించి మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిహారం విషయంలో స్పష్టత ఇవ్వకుండా కేవలం సర్వేలతో కాలయాపన చేస్తూ మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అప్పటిదాకా పోరాటాన్ని ఆపేది లేదన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన 2 వార్డు కౌన్సిలర్ చంద్రకళ శంకర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల 2వ వార్డు కౌన్సిలర్ దయాల చంద్రకళ శంకర్,3వ వార్డు కౌన్సిలర్ రాగుల ప్రదీప్ దంపతులు.





ధర్మపురి వార్త

### బీర్ పూర్ మండలంలో సంచలనం

# అటవీ శాఖ అధికారిపై దాడి..?

- దాడి విషయాలు గోప్యంగా ఉంచే ప్రయత్నం
- ఫోన్ కాల్‌కు అందుబాటులో లేని బీట్ అధికారి..?
- తన స్వగ్రామానికి వెళ్లిపోయారా..?
- ఎక్కడైనా చికిత్స తీసుకుంటున్నారా..?

బీర్ పూర్ ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో అటవీ శాఖ అధికారిపై దాడి..? అనే ప్రచారం సంచలనంగా మారింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం వివరాల్లోకి వెళితే తుంగూరు సెక్షన్ పరిధిలో బాధ్యతలు నిర్వహించే బీట్ అధికారి గురువారం అర్ధరాత్రి తన తోటి బీట్ అధికారులు బేస్ క్యాంప్ సిబ్బంది తో బాధ్యతలు నిర్వహించి రూమ్ కు వెళ్లిన సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ద్వారా దాడికి గురైనట్లు చుట్టుప్రక్కల ప్రజలు చర్చించుకోవడం గమనర్హం . దాడి విషయంపై బీట్ అధికారి గంగారం ను సంప్రదించడానికి ప్రయత్నించగా కాల్ లిఫ్ట్ చేయకపోవడంతో అసలు ఏం జరిగింది అనే విషయం తెలియట్లేదు. అసలు దాడి నిజంగా జరిగిందా..? దాడి జరిగితే ఎవరు చేశారు..? ఎందుకు చేశారు..? దాడికి గురైన అటవిశాఖ అధికారి ఫోన్ కాల్ కు అందుబాటులో లేకుండా లిఫ్ట్ చేయకుండా ఎక్కడికి వెళ్లి పోయారు ఏదైనా చికిత్స తీసుకోవడానికి వెళ్లిపోయారా లేక భయంతో అతని స్వగ్రామానికి వెళ్లిపోయారా అనే విషయం అంతు పట్టకుండా ఉంది. దాడి విషయమై సంప్రదించడానికి పలుమార్లు కాల్ చేసినప్పటికీ బీట్ అధికారి సమాధానం రాకపోవడంతో కాల్ లిఫ్ట్ చేసి జవాబు ఇవ్వకపోవడంతో ఏం జరిగిందో తెలియక అనుమానాలకు నిదర్శనంగా తెలుస్తుంది. బేస్ క్యాంపు లో పనిచేసే వర్కర్ల ద్వారా తెలుసుకుంటే చెవి నొప్పి సమస్యతో ఫోన్ మాట్లాడలేకపోవచ్చని వారి ద్వారా తెలిసింది.మండలంలో బీట్ అధికారిపై దాడి అనే వార్త చుట్టుప్రక్కల గ్రామాలలో దావనంలా వ్యాపించడం తో అసలు ఏం జరిగిందనే విషయం ఎవరికి వారు వారికి తోచినట్టు చర్చించుకోవడం కనిపించింది. ఏది ఏమైనా ఒక అటవీ శాఖ అధికారిపై దాడి జరగడం దాడి జరిగిన విషయాన్ని అధికారులు గోప్యంగా ఉంచే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్న తలెత్తుతుంది. దాడి కి గురైన అధికారి ఏ విషయంలో తనపై దాడి జరిగిందో ఎవరు దాడి చేశారు అనే విషయాలు అధికారులకు సంబంధించి నిజానిజాలు తెలిపినప్పుడే అసలు విషయాలు అధికారులకు ప్రజలకు తెలిసేది. దీనికి సంబంధించి విచారణ యంత్రాంగం పూర్తి విచారణ చేసి వివరాలు తెలిపినప్పుడు దాడికి సంబంధించిన పూర్తి వివరాలు సామాన్య జనానికి తెలుస్తాయి.ఏది ఏమైనా అడవులకు రక్షణగా ఉండాల్సిన అధికారులకే రక్షణ లేకుండా పోతుంది. బీట్ అధికారి దాడి పైన ధర్మపురి రేంజ్ అధికారిని సంప్రదించగ దాడి జరిగినా విషయం పైన సమాచారం అందిందని గ్రామానికి వెళ్లి విచారణ చేసినట్టు తెలిపారు.పూర్తి విచారణ చేసి ఏం జరిగిందో ఎందుకు జరిగిందో దాడి గల కారణాలను వెల్లడించనున్నట్లు తెలిపారు.

## గాయత్రి బ్యాంక్ గొల్లపల్లి శాఖ వార్షికోత్సవం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గాయత్రి బ్యాంక్ గొల్లపల్లి శాఖ మొదటి వార్షికోత్సవాన్ని మండల కేంద్రంలోని బ్యాంకు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. శాఖ ప్రారంభించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఖాతాదారుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బ్యాంక్ సిబ్బంది మాట్లాడుతూ, ఒక సంవత్సర కాలంలో బ్రాంచ్ విశేష అభివృద్ధిని సాధించి గణనీయమైన వ్యాపార ప్రగతిని నమోదు చేసిందని తెలిపారు. బ్రాంచ్ మొత్తం డిపాజిట్లు రూ.10.89 కోట్లు, అడ్వాన్సులు రూ.11.33 కోట్లు నమోదు చేసి, మొత్తం వ్యాపారం రూ.22.22 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించారు. బ్యాంక్ సేవలపై ప్రజల విశ్వాసం పెరుగుతున్నదానికి ఇది నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు.కస్టమర్ల విశ్వాసం మరియు సహకారం వల్లే ఈ స్థాయి విజయాన్ని సాధించగలిగామని బ్యాంక్ ప్రతినిధులు తెలిపారు. భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలను అందిస్తూ ప్రాంతీయ ప్రజల ఆర్థికాభివృద్ధికి కృషి చేస్తామని వారు వెల్లడించారు.ఈ వార్షికోత్సవ కార్యక్రమంలో ఏజీఎం బి. తిరుపతి, ఏబీఎం దర్శన్, బ్రాంచ్ హెడ్ నేరెళ్ల మునిందర్, సిబ్బంది మరియు కస్టమర్లు మోహన్ రెడ్డి, కిషన్, లింబాద్రి, గంగాధర్, రవీందర్, శ్రవణ్, చరణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్ పరిశీలన

### -ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సర్వీస్ రెగ్యులరైజేషన్, ప్రొబేషన్ డిక్లరేషన్ ప్రక్రియకు సంబంధించి జిల్లా విద్యాశాఖాధికారి ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ ప్రక్రియలో భాగంగా అర్హులైన ఉపాధ్యాయుల సర్వీస్ వివరాల పరిశీలన 2026 ఫిబ్రవరి 26 నుండి ఫిబ్రవరి 28 వరకు, తిరిగి మార్చి 2న జగిత్యాల అర్బన్ మండల వనరుల కేంద్రం నందు నిర్వహించబడుతుందని తెలిపారు.సంబంధిత ఉపాధ్యాయులు తమ నిజ సర్వీస్ పుస్తకం, విద్యార్హతల ధృవీకరణ పత్రాలు, నిర్ణీత ప్రొఫార్మాలతో హాజరుకావాల్సి ఉంటుంది.జాబితాలో పేర్లు గల ఉపాధ్యాయులందరూ నిర్ణీత గడువులోగా మండల విద్యాధికారి సమక్షంలో తమ వివరాలను పరిశీలన చేయించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో కోరారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని డబ్బు తిమ్మా య్యపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి విజయ రోడ్డు ప్రమా దంలో గాయపడి చికిత్స పొందు తూ ఆదివారం మృతి చెందగా ఈ ఘటనతో గ్రామంలో వి షాద వాతావరణం నెలకొంది. విజయ కుటుంబ సభ్యులను స్థానిక నాయకుడు ఏలేటి కమ లాకర్ రెడ్డి పరామర్శించి, వారికి రూ.20,000ల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పి, అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సురకంటి ముత్యం రెడ్డి, మధు, సంజీవ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో 3 రోజుల పాటు మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలం వెంకట్రావుపేట గ్రామం సమీపంలో మిషన్ భగీరథ పిసిసిపి ప్రధాన పైప్‌లైన్ లీకేజ్ ఏర్పడటంతో, దానికి మరమ్మతులు చేపట్టనున్నట్లు అధికారులు ప్రకటించారు. ఈ కారణంగా జిల్లాలో జగిత్యాల,ధర్మపురి కోరుట్ల,ధర్మపురి నియోజకవర్గం లో వెల్గటూర్,ధర్మారం,ఎండపల్లి మండలాలను మినహాయించి 2026 ఫిబ్రవరి 23, నుండి ఫిబ్రవరి 25,వరకు. నీటి సరఫరాలో అంతరాయం కలుగు నుంది.పైప్‌లైన్ మరమ్మతు పనుల దృష్ట్యా మున్సిపాలిటీలు గ్రామాల్లోని ప్రజలు ఇబ్బంది పడకుండా,స్థానిక బోర్లు లేదా బావుల నీటిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవాలని మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎం. జానకి సూచించారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు అధికారులు ఈ మరమ్మతు పనులకు సహకరించాలని కోరారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో మగ్గిడి కళాశాల విద్యార్థిని ప్రతిభ

ధర్మపురి,ప్రభాతవార్త:



సీఎం కప్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని మగ్గిడి ఆదర్శ కళాశాలలో చదువుతున్న నక్కల పేట గ్రామానికి చెందిన విద్యార్థిని భుక్యా శ్రావణి ప్రతిభ కనబరిచింది. హైదరాబాద్ లో నిర్వహించిన ఇట్టి పోటీల్లో పవన్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో జగిత్యాల జిల్లా నుండి ప్రాతినిత్యం వహించిన శ్రావణి బ్రాంచ్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా శ్రావణిని కళాశాల ప్రిన్సిపాల్ మహేష్,ఫిజికల్ డైరెక్టర్ రాజేందర్,అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని సన్మానించిన నాయకులు

రాయికల్ ప్రభాతవార్త:




మండలంలోని భూపతీపూర్ గ్రామ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రోజు జగిత్యాల నియోజకవర్గం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వామివారిని దర్శించుకుని వేములవాడ అర్చకులు వేముగంటి గిరిధరాచార్యులు, ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటకృష్ణ, వెంకటరమణ సమక్షంలో ప్రత్యేక పూజలు చేశారు. ఉపసర్పంచ్ సంజీవచారి నాయకులు మహేందర్ గౌడ్, చంద్రశేఖర్,శేఖర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,ముత్యం రెడ్డి, హరీష్ వార్డ్ మెంబెర్స్ పృథ్వీ, రాము ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని జ్ఞాపిక సాలువాతో సన్మానించారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామ శివారులోని బొశెట్టి గణేష్ వ్యవసాయ భూమిలో మృతుడు ఎర్రోళ్ల లింబాద్రి 51 అనే వ్యక్తి అనుమానస్పద స్థితిలో మృతిచెంది ఉన్నట్లు ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట్ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల లింబాద్రి అతనికి తల పగిలి తీవ్ర రక్తస్రావం అయ్యి బోర్లబొక్కలో పడి ఉండి చనిపోయి ఉన్నాడు అని, కొద్ది దూరంలో రోడ్డు ప్రక్కనే అతని బైక్ పడిపోయి ఉన్నదని వివరించారు. మృతుడు లింబాద్రి కుటుంబ కలహాలతో గత కొన్ని సంవత్సరాలుగా భార్య దూరంగా వుంటు ఆమె తల్లిగారింట్లో ఎర్దండిలో తన పిల్లలతో పాటు జీవిస్తున్నది. ఈనెల 20న తన భార్య వద్దకి తన బైక్ మీద ఎర్దండి గ్రామానికి వచ్చి భార్య ఎర్రోళ్ల లక్ష్మీ అతని పిల్లలతో గొడవ పడి, గొడవ కారణంగా లింబాద్రి నీ అతని భార్య, పిల్లలు చంపి ఉండొచ్చని అనుమానం ఉన్నదని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కాగా ఎర్దండి గ్రామపంచాయతీ సెక్రెటరీ పూదరి మనోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై జి నవీన్ కుమార్ తెలిపారు. అంతకు ముందు మెట్పల్లి సిఐ వి అనిల్ కుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన లక్కం రాజశేఖర్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు ఇబ్రహీం పట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం లక్కం రాజశేఖర్ ఆర్థిక ఇబ్బందులు ఉన్నందున జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఆయన తెలిపారు. గత మూడు రోజుల క్రితం అతని భార్య తన తల్లి గారి ఇంటికి వెళ్లగా శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంట్లోని ఫ్యాన్ కి లుంగీ సహాయంతో ఉరి వేసుకుని మరణించినట్లు తెలిపారు. శనివారం ఉదయం ఎంతసేపైనా ఇంట్లో నుండి బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన మృతుడి అన్న లక్కం శ్రీనివాస్ ఇంటికి వెళ్లి చూడగా మరణించి ఉన్నట్లుగా అతని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

◆కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

◆పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్ విధించాలి

◆జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్





**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

పదో తరగతి పరీక్షల లో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం వచ్చేనెల మార్చి 14 తేది నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్ష సెంటర్లలో పూర్తి వసతి ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఎస్ఎస్ సి విధులు నిర్వహించే సూపరింటెండెంట్ లకు డిపార్ట్మెంటల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం శనివారం రోజున ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లాలోని మండల విద్యాధికారులు(20) కేటాయించబడిన సియస్(68) లు మరియు డీఓ(68) లు, కస్టోడియన్లు (8), వాహన ఇంచార్జిలు (20) హాజరయ్యారు. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూవిద్యార్థుల భవిష్యత్తుకు కీలకమైన పదవ తరగతి పరీక్షలు ఎలాంటి లోపాలు లేకుండా జరగాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి చరవాణి ల అనుమతి ఇవ్వకూడదని, ప్రతిఒక్కరు ఐడి కార్డు వేసుకోవాలని, పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, తాగునీరు, విద్యుత్, ఫ్యాన్లు, కూర్చోవడానికి సరిపడా బెంచీలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేసి ప్రశాంత వాతావరణం కల్పించాలని పోలీస్ శాఖకు ఆదేశించారు. ప్రశ్నపత్రాల రవాణా, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. పరీక్షల సమయంలో ఎటువంటి మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు అప్రమత్తంగా పని చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా రవాణా సౌకర్యం, వైద్య సదుపాయాలు అందు బాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అన్ని విభాగాలు సమన్వయంతో పని చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా పరీక్షల విభాగం డైరెక్టర్ నరేందర్ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ గతంలో ఉన్న నియమాలు నిబంధనలు పాటిస్తూ ప్రస్తుత సంవత్సరానికి టైం టేబుల్ విషయం ఖచ్చితంగా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని , పరీక్ష కేంద్రాల నిర్వహణలో గాని , ప్రశ్న పత్రాల నిర్వహణలో గాని వాటి సరఫరా నిర్వహణలో గాని ఎలాంటి నియమాలు పాటించాలో తెలిపారు. హాల్ టికెట్ నెంబర్ విషయంలోగాని , ఓఎంఆర్ షీట్ విషయాలు గానీ నిర్లక్షం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. పరీక్షల అనంతరం ఓఎంఆర్ షీట్లు గాని , మిగిలిన ప్రశ్న పత్రాలను గాని ఏ విధంగా బట్వాడా చేయాలి అనే విషయాలపట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. సంతకాలు ఎవరెవరు ఎక్కడెక్కడ చేయాలి అనే విషయాల మీద జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆన్సర్ స్క్రిప్ట్స్ మీడియంవైస్, సబ్జెక్టు వైస్ , సెంటర్ వైస్ రెడీ చేసుకుని బ్రౌన్ పేపర్ తో ప్యాక్ చేసి అన్ని వివరాలు సరి చూసుకున్నాకే బట్వాడా చేయాలని తెలిపారు. సోషల్ మీడియా విషయంలో అత్యంత జాగ్రత్త ఉండాలని సూచించినారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పర్యవేక్షించాలని తెలిపినారు. అదేవిధంగా ఎస్ హెచ్ వి ఆర్ లో లో జిల్లాస్థాయిలో ఉత్తమ ర్యాంకింగ్ (5 స్టార్ రేటింగ్) సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రశంస పత్రాలు మరియు మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ రాము, జిల్లా పరీక్షల విభాగం అధికారి నరేందర్, జిల్లా కోఆర్డినేటర్స్ లు, మండల విద్యాధికారులు, సియస్ లు, డీఓలు, కస్టోడియన్లు, వాహన ఇంచార్జిలు జిల్లా కోఆర్డినేటర్స్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

**కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:



జిల్లాలో వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి పూర్తిచేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. భూసేకరణ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎక్కడ జాప్యం జరగకుండా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. శనివారం కరీంనగర్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కరీంనగర్ హుజురాబాద్ ఆర్డీవోలు, భూసేకరణ, ఇరిగేషన్ అధికారులతో జిల్లాలోని వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూ సేకరణ పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఇందిరమ్మ వరద కాలువ, మిడ్ మానేరు రిజర్వాయర్, మోతే ప్రాజెక్టు కెనాల్స్, గౌరవెల్లి రిజర్వాయర్ కెనాల్స్ చొక్కా రావు ఎత్తిపోతల పథకం పనులు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు అదనపు పనులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియపై పూర్తిస్థాయిలో సమీక్ష నిర్వహించారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన పనుల పురోగతి భూ సేకరణ ఎంతవరకు పూర్తయిందన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పనుల పురోగతి స్పీడ్ అప్ చేసేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని వాటి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. భూ సేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టి ప్రాజెక్టుల పనులు సజావుగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూసేకరణ విషయంలో జాప్యం ఎక్కడా జరగకుండా త్వరగా చర్యలు తీసుకొని ప్రక్రియను పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన అదనపు పనులు కెనాల్స్ నిర్మాణం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నదని ఆ దిశగా అధికారులు ప్రత్యేక చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో భూసేకరణ విభాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్ ప్రకాష్, కరీంనగర్ ఆర్డిఓ మహేశ్వర్ హుజురాబాద్ ఆర్డిఓ రమేష్ బాబు ఇరిగేషన్ శాఖ ఈఈలు రఫిక్, సంతు ప్రకాష్, డిఈ ప్రశాంత్ తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇసుకరీచూలు పరిశీలించిన అధికారులు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**

జగిత్యాల,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని పలు మండలాల్లో ఇసుక రీచులను మైనింగ్, భూగర్భ జల,రెవెన్యూ ఇరిగేషన్ శాఖల అధికారులు ఉమ్మడిగా తనిఖీ చేశారు. కథలాపూర్ మండలంలోని సిరికొండ, తక్కలపల్లి; మెట్టుపల్లి మండలంలోని ఆత్మకూర్; కోరుట్ల మండలంలోని పైడిమడుగు; మల్లాపూర్ మండలంలోని సతారం, వి.వి.రావుపేట; రాయికల్ మండలంలోని ఇటిక్యాల, జగన్నాథపూర్ సాండ్ రీచులను అధికారులు పరిశీలించారు. ఈ తనిఖీల్లో భూగర్భ జల శాఖ అధికారులు వాల్టా చట్టం నిబంధనలను పరిశీలించి,సదరు రీచుల నుండి ఇసుక త్రవ్వకాలు జరపడం సాధ్యం కాదని తేల్చి చెప్పారు. దీనికి బదులుగా,స్థానిక అవసరాల కోసం జగిత్యాల పట్టణంలోనిసాండ్ బజార్ నుండి ఇసుకను కొనుగోలు చేయాలని అధికారులు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ప్రభుత్వం రాయితీ ధరకు ఇసుకను అందిస్తోంది. మెట్రిక్ టన్నుకు రూ. 900లుగా నిర్ణయించారు. ఒక ట్రాక్టర్ 4 మెట్రిక్ టన్నులు ధర 3600 తో పాటుగా సర్వీస్ చార్జీలు 346 కలుపుకుని మొత్తం3,946ధరకు లభించనుంది. ఒక్కో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి8 ట్రాక్టర్ల (32 మెట్రిక్ టన్నులు) ఇసుకను కేటాయించనున్నారు. లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో ఇసుక బుక్ చేసుకోవడానికి,ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీ.లబ్ధిదారుని ఆధార్ కార్డు.గ్రామ పంచాయతీ కార్యదర్శి జారీ చేసిన ఇసుక కూపన్.ఇందిరమ్మ ఇళ్లు కాకుండా సాధారణ భవన నిర్మాణాల కోసం మెట్రిక్ టన్ను ఇసుక ధరను1,300లుగా నిర్ణయించినట్లు అధికారులు స్పష్టం చేశారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, అధికారికంగా సాండ్ బజార్ నుండే ఇసుకను పొందాలని కోరారు.

## పత్తి రైతులకు ఊరట

●కొనుగోలు గడువు మరో వారం పొడిగింపు

●ఎమ్మెల్యే విజయరమణరావు కృషితో పెరిగిన గడువు

●ఈనెల 27 వరకు విక్రయించుకోవచ్చు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పత్తి రైతుల సమస్యలపై పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు చేసిన కృషి ఫలించింది. సిసిఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) నిబంధనల ప్రకారం ఫిబ్రవరి 20తో ముగియాల్సిన పత్తి కొనుగోలు ప్రక్రియను, ప్రభుత్వం మరో వారం రోజుల పాటు అంటే ఫిబ్రవరి 27 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో ఇంకా రైతుల వద్ద పత్తి నిల్వలు ఉన్నాయని, గడువు ముగిస్తే రైతులు నష్టపోతారని గుర్తించిన ఎమ్మెల్యే విజయరమణ రావు.. గురువారం రోజున స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకి ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. ఎమ్మెల్యే విన్నపంపై మంత్రి తక్షణమే స్పందించి, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వం ఈ పొడిగింపు నిర్ణయం తీసుకుంది. తమ కష్టాలను గుర్తించి గడువు పెంచేలా కృషి చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావుకు, మంత్రి తుమ్మల నాగేశ్వర రావుకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.

## ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటన సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు

■జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

**గంభీరావుపేట,ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగే ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. శనివారం స్థానిక మండల కేంద్రంలో హెలీ ప్యాడ్ ఏర్పాట్లు ఎస్పీ స్వయంగా అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచించారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ అనిల్ కుమార్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడాకారుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తా

**-రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మపురి,ప్రభాతవార్త:**

క్రీడాకారుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫూ అకాడమీ ఆధ్వర్యంలో మార్చ్ 8 నుండి రాష్ట్రస్థాయి కుంగ్ ఫూ,కరాటే పోటీలు నిర్వహిస్తుండగా, వాటికి సంబంధించి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి చేతుల మీదుగా పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గ్రామీణ స్థాయి క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఇట్టి టోర్నమెంట్ లో సుమారు 700 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారని టోర్నీ నిర్వాహకుడు కస్తూరి ప్రవీణ్ మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మాజీ జెడ్పిటిసి సభ్యులు బాదినేని రాజేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

